10/5/57

సంపుటము 11 సంచిక 122

Estd. 1925. RegH. 45.

# గోలకొండపత్రిక

హైదరాబాద్ శుక్రవారము 10-5-57

4 పేజీలు 7 నయాపైసలు

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

102138

### శాంతివిధానం అందరికీ లాభకరం

న్యూఢిల్లీ, మే 9

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఢిల్లీలోని విదేశీ విలేఖరుల సంఘం వారిచేత్వాలు చేసిన విందు సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ శాంతి విధానాన్ని వివరించారు. ఈ విషయం అరగేర్చుకొని ఈ దేశ ప్రయోజనార్థమే గాక యితరదేశాల ప్రయోజనాలకు కూడ ఉద్దేశించబడినట్లు వివరించారు. ఈ దేశం శాంతి విధానాన్ని అనుసరిస్తున్నకొద్దీ గనుక సానుభూతితో విలేఖరులు వర్తించాలన్నారు.

### ఆటోమేటిక్ ఓటింగ్ పద్ధతి

న్యూఢిల్లీ, మే 9. లోకసభలో కొనిసారి ప్రతిపాదనలు చేయబడి ప్రత్యేక భావంలో ఉంటాయి. ఇటీవల కొత్త విధానం చేయబడిన ఆటోమేటిక్ ఓటింగ్ పద్ధతి దృష్ట్యా ఈ విధంగా కీట్ల కేటాయింపు జరిగింది- అయితే ఆ విధానం పూర్తి కావడానికి మరికొంత కాలం పడుతుంది. కొత్త పద్ధతిలో సభ్యులు తమ సీట్లలో కూర్చుండియే ఓటు చేయవచ్చు. ఓటు చేయడం, లెక్కించడానికి పట్టే సమయం ఈ కొత్త పద్ధతిలో 15 నిమిషాలు తగ్గుతుంది.

# కుటుంబ పథకంద్వారా జనాభా నిరోధానికి విస్తృత ఉద్యమం

## కొనసాగించబడటం అత్యవసరమని ప్రధాని నెహ్రూ

### 'ప్రజల ఆరోగ్యస్థాయి పెరగాలంటే వారికి మంచి ఆహారంలభ్యం కావాలి'

న్యూఢిల్లీ, మే 9

ఎక్కువ మంది పిల్లలుకలగకుండా కుటుంబపథకాన్ని అమలు జరపడంద్వారా జనాభాను అరికట్టడానికి విస్తృతమయిన ఉద్యమాన్ని కొనసాగించవలసి ఉన్నదని భారత ప్రధానిశ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పిలుపు యిచ్చారు.

ఒక ఆరోగ్య శాఖ ప్రచురణకు పీఠికనువ్రాస్తూ ఎన్ని యిబ్బందులు ఎదురైనా కుటుంబ పథకం చాల ముఖ్యమైన అంశమనీ, ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన కొద్దిపాటి దేశాలలో ఇండియా ఒకటనీ శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ఇంతవరకూ పురోగమంలో జరిగినకృషి గొప్పది కాకున్నా ప్రశంసాపాత్రమైనదేనని ఆయనన్నారు.

కుటుంబ నియంత్రణను విస్తృతపరిచి, విజయవంతం చేయడం భారత దేశ భవిష్యత్తుకు చాల ముఖ్యమని ఆయనన్నారు.

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

దేశ ప్రజల ఆరోగ్య స్థాయిని హెచ్చించడానికి సరియైన సమాహారాన్ని తగినంతగా సరఫరాచేయాలి. దారిద్ర్యం, ఆరోగ్యం ఒకేతోట పోస్తాయం కాదు.

"అందువల్ల వ్యక్తి మరియు కుటుంబ ఆరోగ్యానికిగాను తగినంత పోషణ అవసరం. సమాహారం లభించేటట్లుచేసే ఆహార అలవాట్లను పెంపొందించాలి. మనదేశంలో చాలమంది దురదృష్టవశాత్తూ సరియైన ఆహారాన్ని పొందలేకపోతున్నారు. మంచి ఆహారాన్ని తీసుకోలేకపోవడం కూడ సమీకృతమైన ఆహారాన్ని గైకొనడంలేదు.

"మంచిపిండి సరఫరా అవసరతకూడ ఉంది. మన గ్రామీణ ప్రాంతాలలో చాలచోట్ల ఆహారత ఉంది.

"రోగం, అనారోగ్యంపై జరిపే సమరం దారిద్ర్యంపైజరిపే సమరమే. అన్ని విధాలా దేశస్థాయిని పెంపొందించడానికి మనం ప్రయత్నిస్తున్నాం మన పంచవర్ష ప్రణాళికలు యిందుకు ఉద్దేశించ బడినవే.

"ఇవన్నీ జరుగుతున్నా రోగ నిరోధానికి ప్రత్యేక కృషి జరగాల్సి ఉంది. వివిధ జాఢాకరమైన రోగాలు అనేకమంది ప్రజల్ని పీడిస్తున్నవి. మలేరియా, క్షయ, కుష్ఠు, సుఖరోగాలు మానవజాతిని పీడిస్తున్నవి. ఈ పుస్తకంలో ఈ వ్యాధులను గురించిన వివరాలుంటాయి."

ఆరోగ్య శాస్త్రం యిచ్చే కొత్త జ్ఞానంతో ఆయుర్వేద, యునాని పద్ధతుల్లోని దేశీయ విధానాల్ని మేళవించ వచ్చునని ఆయనన్నారు.

### కారణం లేకుండా అరెస్టులు

పాక్ పోలీసుల చర్యకు భారత ప్రభుత్వ నిరసన

న్యూఢిల్లీ, మే 9

లాహోరులోని భారత డిప్యూటీ హైకమీషనర్ కార్యాలయానికి చెందిన యిద్దరు సీనియర్ ఉద్యోగులను అవసరంగా అరెస్టు చేసినందుకు పాకిస్తాన్ పోలీసుల పైభారత ప్రభుత్వం తమ నిరసనను పాక్ ప్రభుత్వానికి తెలియజేస్తున్నది.

గోవిందస్టేట్, ఎం. బి. రాజా అనే ఈ ఉద్యోగులు లాహోర్‌లోని యూ-ఎన్- రైల్వే కేంద్రంవద్ద ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మన్గుకు భారత రైల్వే ఉద్యోగులతో కలసి పనిచేస్తున్నారు. ఈ అరెస్టులు జరిగినవి.

### కేరళ ప్రభుత్వానికి 3 ఓట్లే మెజార్టీ

అనధికార తీర్మానానికి ఓటమి

త్రివేంద్రమ్, మే 9

కోర్టులచే విధింపబడిన మరణ శిక్షల్ని యావజ్జీవశిక్షలుగామార్చాలనే ప్రభుత్వ ప్రతిపాదనను సభ నిరాకరిస్తున్నదనే కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ పి. టి. చాకో ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని కేరళ శాసనసభ నేడు తిరస్కరించింది. తీర్మానానికి అనుకూలంగా 59 ఓట్లు, వ్యతిరేకంగా 62 ఓట్లు వచ్చినవి- కాగా ప్రభుత్వ మెజార్టీ కేవలం 3 ఓట్లు మాత్రమే.

మరణశిక్షల రద్దుకూ ఈ తీర్మానానికీ ఏమీ సంబంధం లేదనీ, మరణ శిక్షల్ని రద్దుచేయడానికి కేరళ ప్రభుత్వం ఎట్టి చర్యనూ గైకొనలేదనీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ చాకో అన్నారు- ఒకకాంగ్రెసువాదినికాత్యచేసిన హానుపిళ్ళై అనే కమ్యూనిస్టును మరణ దండన నుండి రక్షించడానికి తదర్యత్ద్దేశించబడుతుంది. ప్రభుత్వ తదర్యత కమ్యూనిస్టుపార్టీని బలపర్చుకోవడానికే ఉద్దేశించ బడినదని ఆయనన్నారు.

ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ పట్టంథాను పిళ్ళై తీర్మానాన్ని బలపరిచారు. రాష్ట్రపతి ప్రభుత్వ చర్య రాజ్యాంగవిరుద్ధమని ఆయనన్నారు.

### ఆంధ్రలోని మూడుజిల్లాలందు న్యాయశాఖ

కార్యవర్గ శాఖనుండి వేరుపరచేవిషయమై ఇంకా నిర్ణయం జరుగలేదని ముఖ్యమంత్రి

హైదరాబాదు, మే 9

కృష్ణా గుంటూరు తూర్పు గోదావరిజిల్లాలలో న్యాయశాఖను కార్యవర్గ శాఖనుండి వేరుపరచే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ ఇంకవరకు ఈ విషయమై ఎట్టి నిర్ణయం తీసుకోవ బడలేదని ముఖ్యమంత్రి నటిఉదయం గ్రీకల్యాండ్సులో పత్రికా ప్రతినిధులు కలుసుకొనగా తెలిపారు. వీరిని వేరుచేయడానికై తక్కువ వ్యయం ఉండేలా చూడాలని ఉద్దేశిస్తున్నామ్ ఇప్పటివరకు కడించిన అభిప్రాయాన్ని బట్టి ఆ విధంగా సభవ కొనసాగే తీరవలసి వస్తుందనన్నారు.

ఆంధ్రలో భూ సంస్కరణల ప్రవేశపెట్టే విషయంగూర్చి ఈ సమస్య సవివరంగా పరిశీలించ వలసినదని త్వరపడి ఎట్టి నిర్ణయాలను తీసుకొనడానికి వీలులేదని పట్టే ఆర్థిక సంవత్సరంవరకు భూసంస్కరణల అమలుకు సిద్ధం చేయబడగలదని శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

శ్రీ సంజీవ మండలి సమావేశాన్ని గూర్చి ఇంకా అధికారికంగా ఎట్టి తేదీ తెలియజేయలేదన్నారు.

హైదరాబాదు ఆంధ్ర పి.సి.సి. లవీకరణ జరుగనున్నందుకు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. సరియైన దృక్పథంతో నిర్ణయింపబడినదని భావించారు ముఖ్యమంత్రి.

### పార్లమెంట్ సమావేశాలు నేడే ప్రారంభం: కార్యక్రమవివరాలు

న్యూఢిల్లీ, మే 10

జనరల్ ఎన్నికల అనంతరం ఏర్పడిన కొత్త లోకసభ తొలి సమావేశం నేడు ప్రారంభమవుతుంది- సాధారణ బడ్జెటుపై చర్చకు 4 రోజులు కేటాయించబడినవి- ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మే 15 వ తేదీ సాయంత్రం 5 గంటలకు సాధారణ బడ్జెటును ప్రతిపాదిస్తారు- మే 23 నుండి, 31 వరకూ దానిపై చర్చ జరిగిన తరువాత పార్లమెంటు ఉభయ సభలూ శాసన నిర్ణయం లేకుండా వాయిదా పడుతాయి-

కాగ్యసభలో బడ్జెటుపై చర్చ మే 20, 21, 22 తేదీలలో జరుగుతుంది- రైల్వే బడ్జెటు మే 14 న ఉభయ సభలలోనూ ప్రతిపాదించబడుతుంది- లోక సభలో మే 21, 22, 23 తేదీలలోనూ, రాజ్య సభలో మే 27, 28 తేదీలలోనూ తుబడ్జెట్‌పై చర్చ జరుగుతుంది-

మే 13వ తేదీన ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగించిన తరువాత అది వాయిదా వేయబడుతుంది- రాష్ట్రపతి ప్రసంగంపై 3 రోజుల చర్చ మే 14న లోకసభలో ప్రారంభమవుతుంది. రాజ్యసభలో మే 16, 17 లలో జరుగుతుంది

ఈ సమావేశంలో ఉభయసభలూ చాల ముఖ్యమయిన బిల్లుల్ని ఆమోదించవలసి ఉంది. అర్జెన్సులకు బదులుగా కొన్ని బిల్లులున్నవి. చీటీలూ కార్పొరేషన్ బిల్లు; కార్మిక వివాదాల బిల్లు, రిజర్వ్ బ్యాంక్ బిల్లు; స్టేటుబ్యాంకు బిల్లు, కేంద్ర ఆస్తుల పన్ను బిల్లు కనీస వేతనాల బిల్లు రైల్వే రక్షణ బిల్లు యిందు ముఖ్యమైనవి.

### జీవిత విలువలలో సంపూర్ణమైన మార్పు

సాధించడమే భూదానోద్యమ లక్ష్యమని సర్వోదయ మహాసభలో జయప్రకాశ్

సర్వోదయనగర్ (కలిది), మే 9

అఖిలభారత సర్వోదయ సంఘం నేడిక్కడ సమావేశమై దేశంలో భూదానోద్యమ భవిష్యత్ కార్యక్రమాన్నిగురించి చర్చలు జరిపింది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ, బాబా రాఘవదాస్, గోకుల్ భట్ పటేల్, శాఖర్ దాస్ మున్నగు ప్రముఖ సర్వోదయ కార్యకర్తలు చర్చలలో పాల్గొన్నారు.

సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ సిద్ధరాజ్ ఢడ్ఢా చర్చను ప్రారంభించారు చాలమంది ఉపన్యాసకులు జరుగనున్న సమావేశానికి పరిమితిని నిర్ణయించాలన్నారు. అక్కడ గ్రామదానం పథకం వచ్చిచందున గ్రామరాజ్ పథకమూడా దాన్ని తీసుకొని పోవాలన్నారు.

సర్వోదయ కార్యకర్తలంతా తమ జీవిత కాలాన్ని భూదానోద్యమానికి అంకితం చేశారని శ్రీ జయప్రకాశ్ నారాయణ అన్నారు. అందువలన తమ మిత్రుల్ని నిర్ణయించే మనస్తత్వంతో పనిని ప్రారంభించ రాదన్నారు జీవిత విలువలలోనే పరిపూర్ణమైన మార్పును తీసుకొని రావాలని తాను ఉద్దేశిస్తున్నామన్నారు. భూదానోద్యమం ఈ మార్పుకు ప్రారంభం- స్వయంపోషకమయిన గ్రామాలుగల "గ్రామరాజ్య" అంతిమ ఆశయానికి దీని కార్యకర్తలు కొనిపోవాలి-

దేశంలోని రాజకీయ పక్షాలు - కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీలు - ఈ ఉద్యమాన్ని బలపరుస్తున్నవనీ, ఒక సంవత్సరంలో గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించేటట్లుచేస్తాయనీ అభివృద్ధి పరచాలనీ శ్రీ జయప్రకాశ్ అన్నారు-

ఆచార్య వినోబాభావే కూడ పరిమితిని నిర్ణయించరాదనే శ్రీ జయప్రకాశ్ అభిప్రాయాన్ని బలపరిచారు. భూదానోద్యమానికి ప్రజల్ని ఆకర్షించి గ్రామ రాజ్య ఆశయాన్ని సాధించడానికి కృషి చేయవలసిందిగా అయనభూదాన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు-

#### సర్వోదయ ప్రచురణల ప్రదర్శనం

ఆచార్య వినోబాభావే నేతృత్వం యిక్కడ సర్వోదయ ప్రచురణల ప్రదర్శనానికి శ్రీకారం శోభోత్సవం చేశారు. భూదానోద్యమంపై వివిధభాషలలో ప్రచురణలు ఉన్నవి-

ఆ తరువాత ఆచార్య వినోబాభావే ప్రసంగిస్తూ సాహిత్యం, ఆత్మ శక్తుల పాత్రముఖ్యాన్ని ప్రస్తావించారు. గాంధీజీ సాహిత్యాన్ని చదువనందుకు కాంగ్రెసు వాదులిద్దరు ఎన్నికలప్పుడే శ్రద్ధచూపి గాంధీ సాహిత్యాన్ని చదువడానికి సమయంలేకుండా చేసుకొంటున్నారని ఆయనన్నారు.

సాహితీపరుల్ని కలసి భూదానోద్యమ ప్రచారానికి వారి సహాయాన్ని పొందవలసిందిగా ఆయనసర్వోదయ కార్యకర్తలకుసలహా ఇచ్చారు-

ఇంతకు ముందు శ్రీ వినోబాభావే సర్వోదయసేవా సంఘ సమావేశానికి అధ్యక్షత వహించారు. సర్వోదయ కార్యక్రమాన్ని అమలుపరచడానికి కార్యకర్తలు ఎట్టి పద్ధతుల కొనాలో ఆ సమావేశంలో చర్చించబడింది.

#### సర్వోదయ మహాసభ

నేటి మధ్యాహ్నం శ్రీ బాబా రాఘవదాస్ అధ్యక్షతలో 9వ సర్వోదయ మహాసభ ప్రారంభ సమావేశం జరిగింది-

ప్రారంభానంతరం గాంధీశాంతి నిధి కార్యదర్శి శ్రీ ధోత్రాజ్ మిశ్రా జాతీయ, అధ్యక్షుని అభ్యర్థనంతో శ్రీ కె. తేలుగు కేరళ కవులు భారతదేశంలోని యితర ప్రాంతాల నుండి వచ్చిన ప్రతినిధుల్ని, ప్రేక్షకుల్ని ఆహ్వానించారు-

ఈ ప్రారంభోత్సవానికి బాబారైన వారిలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్- ఢేబర్, ప్రధాన కార్యదర్శులు శ్రీ శ్రీ మహదేవ్ దేశాయ్, శ్రీమన్నారాయణ, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ నవకృష్ణచౌదరి, ఆచార్య కాకా కాలేల్కర్, శ్రీ జయప్రకాశ్ నారాయణ (తర్వాత) ముఖ్యులున్నారు. రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, మరాష్ట్రీ కేశాయ్, ఎన్- వి- డాంగే యున్నారు. మహాసభ అయిదురోజులు కొనసాగాలంటూ సందేశాలు పంపించారు.

ఆచార్య వినోబాభావే మహాసభలో ప్రసంగిస్తూ భూదానోద్యమ ప్రాముఖ్యతను వివరించి, ప్రస్తుత దశలో ప్రేమ, సేవ అవసరమన్నారు. భూదానోద్యమాన్ని కొందరు ప్రారంభంలో సరిగా అర్థం చేసుకోలేకపోయినా దాని వ్యాప్తికి ప్రస్తుత వాతావరణం తగి ఉన్నదని ఆయనన్నారు. ఈ ఉద్యమాన్ని అన్ని పార్టీలూ బలపరుస్తున్నవి- అందువలన ఉద్యమం ఆశయాల్ని నెరవేర్చడంలో యిబ్బంది ఉండదు.

## భారీయంత్రాలఉత్పత్తికి విస్తృతమైన పథకం

### భారత ప్రభుత్వం రూపొందించిన వైనం

న్యూఢిల్లీ, మే 9

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో భారీయంత్రాల అభివృద్ధికి విస్తృతమైన ఒక పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తున్నది.

ఉక్కుకర్మాగారాలు, కెమికల్ మరియు ఫెర్టిలైజర్ పరిశ్రమలు మున్నగు వివిధ పరిశ్రమలువిషయమై దేశ అవసరాలను ఎదుర్కొడానికి ఆర్థిక అంశాల్ని సమీకరించేవిధంగా మొత్తం ప్రాజక్టులన్నీ అభివృద్ధి చేయబడుతాయి.

ఈ కార్యక్రమంలో గల వివిధ ప్రాజక్టు విషయమై వివరాల్ని యింకనూ రూపొందించవలసి ఉంది. మొత్తం దీనికి రు. 90 కోట్ల ఖర్చవుతుందని, అందు రు. 50కోట్లు విదేశీ మారకంనుండి వినియోగించబడునని తెలుస్తున్నది-

1. భారీ యంత్రాల నిర్మాణ యంత్రాంగం, 2. విమానాలు తదితర పరికరాల అవసరాల్ని తీర్చేపుడు, 3. ప్లేటు, పాత్రలపుడు, 4. భారీ యంత్ర పరికరాల నిర్మాణ యంత్రాంగం, 5. గనుల యంత్రాంగం, పరికరాల ఫ్యాక్టరీ, 6 అలాయ్ మరియు ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి ఈపథకం అవకాశమిస్తుంది-

భారీ యంత్రాల నిర్మాణానికి కేంద్ర భారీయంత్రాల నిర్మాణ ఫ్యాక్టరీని నెలకొల్పాలని సోవియట్ నిపుణుల బృందం చేసిన సిఫార్సుల్ని ఆమోదించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది- సంవత్సరానికి 60,000 టన్నుల యంత్రపరికరాల్ని ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని రెండుదశలలో నెలకొల్పాలని సోవియట్ నిపుణులు సిఫార్సు చేశారు-

## నిరాయుధీకరణకు అవిరళ కృషి

### మాక్మిలన్ అడినాయర్‌ల సంయుక్త ప్రకటన

బోన్, మే 9

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ అడినాయర్ చర్చల అనంతరం నేడు జారీ చేసిన సంయుక్త ప్రకటనలో ముఖ్యమైన విధాన సమస్యలపై వీరాభిప్రాయాల్ని వెలిబుచ్చారు.

నిరాయుధీకరణకు అవిరళ కృషి చేస్తూ దురాక్రమణ జాతుని అణచడానికి "నాటోకు అన్ని విధాలైన అధికారాలూ యివ్వాలని ఉభయ దేశాలూ కృత నిశ్చయమైనట్లు ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

స్వేచ్ఛగా ఉండే ఎన్నికలు జరిపేందుకు పర్యాటు, జర్మనీ విలీకరణ అవసరతల్ని ఉభయ ప్రభుత్వాలూ గుర్తించినవని ఆ ప్రకటనలో ఉంది.

ఉభయ దేశాలూ సంతకాలు చేసిన రక్షణ సమస్యల్ని గురించి లండన్‌లో బ్రిటిష్ నాయకులతో చర్చించవలసిందిగా పశ్చిమజర్మనీ రక్షణ మంత్రి కోరబడినట్లు ఆ ప్రకటన పేర్కొన్నది.

### ఆంధ్రలోని మూడుజిల్లాలందు న్యాయశాఖ

కార్యవర్గ శాఖనుండి వేరుపరచేవిషయమై ఇంకా నిర్ణయం జరుగలేదని ముఖ్యమంత్రి

హైదరాబాదు, మే 9

కృష్ణా గుంటూరు తూర్పు గోదావరిజిల్లాలలో న్యాయశాఖను కార్యవర్గ శాఖనుండి వేరుపరచే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ ఇంకవరకు ఈ విషయమై ఎట్టి నిర్ణయం తీసుకోవ బడలేదని ముఖ్యమంత్రి నటిఉదయం గ్రీకల్యాండ్సులో పత్రికా ప్రతినిధులు కలుసుకొనగా తెలిపారు. వీరిని వేరుచేయడానికై తక్కువ వ్యయం ఉండేలా చూడాలని ఉద్దేశిస్తున్నామ్ ఇప్పటివరకు కడించిన అభిప్రాయాన్ని బట్టి ఆ విధంగా సభవ కొనసాగే తీరవలసి వస్తుందనన్నారు.

ఆంధ్రలో భూ సంస్కరణల ప్రవేశపెట్టే విషయంగూర్చి ఈ సమస్య సవివరంగా పరిశీలించ వలసినదని త్వరపడి ఎట్టి నిర్ణయాలను తీసుకొనడానికి వీలులేదని పట్టే ఆర్థిక సంవత్సరంవరకు భూసంస్కరణల అమలుకు సిద్ధం చేయబడగలదని శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

శ్రీ సంజీవ మండలి సమావేశాన్నిగూర్చి ఇంకా అధికారికంగా ఎట్టి తేదీ తెలియజేయలేదన్నారు.

హైదరాబాదు ఆంధ్ర పి.సి.సి. లవీకరణ జరుగనున్నందుకు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. సరియైన దృక్పథంతో నిర్ణయింపబడినదనీ భావించారు ముఖ్యమంత్రి.

### గోకవరంలో అగ్నిప్రమాదం

ఒక స్త్రీ సజీవ దహనం

హైదరాబాదు, మే 9

రాజమండ్రివద్ద గల గోకవరం గ్రామంలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో 66 గుడిసెలు పరమరాజు స్త్రీతిలయాయి, ఒక స్త్రీ సజీవంగా దహనమైంది.

పరిశుభ్రతలు, కాస్త్యం లాలా నాశనమయింది కూడా ఒక కారణంగా పేర్కొనబడింది. కొత్త తగులబడ్డాయి.

ఏయోల
పరిమళద్రవ్యములు
ఆహార పదార్థములు
ఐస్‌క్రీమ్
బిస్కట్లు
కన్ఫెక్షనరీ
ఎరేటెడ్ వాటర్
మొదలగునవి.
MODAK & CO.
265, PRINCESS ST. BOMBAY 2.
265. ప్రిన్సెస్ వీధి బొంబే 2.

### విజయవాడ వద్ద మరో మానవర్సిటీ అవసరం

ఆంధ్రులు ఆందోళన చేయాలని శ్రీ డి. వి. కృష్ణయ్య సూచన

విజయవాడ, మే 9

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కృష్ణానదీ తీరంలో అమరావతి విశ్వవిద్యాలయం పేరుతో మరో విశ్వవిద్యాలయాన్ని స్థాపించేందుకు విజయవాడలో మరో కాలేజీల విద్యాలయం చేసేందుకు మనం ఆందోళన చేయాలి" అని ఎన్-ఆర్-ఆర్-కి-ఎ-ఆర్- కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి- వి- కృష్ణయ్య ఆంధ్ర సాంస్కృతిక సంఘం నాల్గవ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో కళలు, సంస్కృతి వికసించడానికి ఇరోధికంగా సాంస్కృతిక సంస్థ లేర్పడి కృషి చేయాలని ఆయన అన్నారు.

విజయవాడ నగరం ముఖ్యగా పోతున్న కాలవల ఒడ్డులందుగల పి- డబ్ల్యూ- డి- స్థలాలు వృథాగా దుర్వినియోగ పడుతున్నందున విచారిస్తూ విజయవాడ నగరాభివృద్ధి దృష్ట్యా ఆ స్థలాలను వ్యాపారస్తులకిస్తడం కన్న సాంస్కృతిక సంస్థలకు ఇవ్వడం కూడా మంచిదని శ్రీ డి-వి- కృష్ణయ్య సూచించారు. నగరంలో ఉన్న బజారు, ఏలూరు, రైవస్ కాలువల ఒడ్డులందు పూర్తుల నిర్మాణాన్నికూడా ఆయన సూచిస్తూ నగరాభివృద్ధికి యిస్తుతి స్పెషల్ ఆఫీసర్ శ్రీ రామరెడ్డి కృషిని అభినందించారు. విజయవాడలో ఒక సంచార గ్రంథాలయంకూడా ఏర్పాటు కావాలని శ్రీ కృష్ణయ్య అన్నారు.

ఆంధ్ర సంస్కృతి సంఘం వార్షికోత్సవాలను శ్రీమతి డా॥ అబ్బమాంబ (ఎం-పి-) ప్రారంభించారు. (ఎ.ఎన్.ఎస్)

### ఐలాండ్ వ్యాస్ శుక్రవారం మణికి 10 పేలు

క్లెయిమ్స్ కమిషనర్‌చే పరిశీలించి మంజూరీ

హైదరాబాద్, మే 9

[illegible] లో జరిగిన మహా [illegible] ప్రదర్శనలో [illegible] నాయకుడు [illegible] కమిషనర్ బి-జి- [illegible] ప్రత్యేక రూ [illegible] మంజూరుచేశారు- [illegible] రైలులో వెళ్ళి మరణించిన అందుకుగాను నష్టపరిహారం [illegible] మొత్తం రు- 24600 [illegible] చేయబడినది

ఈ రైలు ప్రమాదంలో మరణించిన వారసయ్యా అనే ఆతని తల్లికి క్లెయిమ్స్ కమిషనర్ రు. 5500 నష్టపరిహారం మంజూరు చేశారు. కాని ఈ మరణించిన వ్యక్తికి భార్యాకలదని తెలిసిన మీదట ఇందు నగభాగం ఆపివేయబడుతాయి అని తెలుస్తున్నది.

క్లెయిమ్స్ కమిషనర్ ఇంతవరకు 170 నష్ట పరిహారపు దరఖాస్తులు పరిశీలించారు- ఈ ప్రమాదం సందర్భములో మొత్తం 190 దరఖాస్తులు పైలు చేయబడినవి.



విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు గారు 6 వ తేదీన జానిలీ హాల్ (హైదరాబాద్)లో ప్రారంభోత్సవం చేసిన 16 వ అఖిల భారత లలిత కళల ప్రదర్శనాన్ని తిలకిస్తున్న దృశ్యం.

ACCURATE DISPENSING at
GANESH
MEDICAL HALL

## మోటారు బళ్ళ వేగానికి పరిమితి

హైదరాబాద్, మే 8

మోటారు డ్రైవర్లు ముఖ్యంగా లారీ డ్రైవర్లు హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో జనసమ్మర్దం గల రోడ్లమీద లారీల్ని వేగంగా నడుపుతూ, ప్రాణానికి, ఆస్తికి నష్టం కలుగుతుందేమో అన్న ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్నారని తెలుస్తున్నది. ఈ రెండు నగరాలలోను వేగానికి కల పరిమితి గంటకి 30 మైళ్ళు కొన్ని రోడ్లమీద జాగ్రత్తగా పరిమితి యింకా తగ్గించ బడింది- దానిని సూచించే సైన్‌బోర్డులు యేర్పాటు చేయబడ్డాయి- ఇట్టి సైన్‌బోర్డులను చూసి, ఆయా ప్రాంతాలలోని రోడ్లమీద నిర్ణీతమైన వేగం - పరిమితి ప్రకారం మోటారు బళ్ళు నడిచేటట్టు చూడాలని ప్రజలనుకోరడమవుతున్నది- వేగం పరిమితి విషయంలో ఏమైనా అతిక్రమణ జరిగినట్లయితే పట్టరీత్యా చర్య గైకొనబడుతుందని ఒక ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడింది-

## తప్పిపోయినాడు

14 సంవత్సరముల వయస్సు గల దుంపల గోపాల్ రెడ్డిఅను పిల్లవాడు చిత్తూరు జిల్లా, కాళహస్తి తాలూకా ఏరుపేడు నమీపంలోని శ్రీ వ్యాసాశ్రమంలో చదువుతూ, అక్కడనుంచి 3-4-57 తేదీన వరారీ అయినాడు. ఈ పిల్లవాని గుర్తులు:- ఎరుపు చాయలో పొట్టిగా వుండి పై భాగపు పండ్లు ముందుకు వున్నవి- ఇట్టి పిల్లవాని జాడ తెలిసిన వారికి రు. 50-0-0 బహుమతి ఇవ్వబడును.

ఇట్లు
[illegible] రెడ్డి
కుందకల్లి- అలంపూర్
తాలూకా, మహబూబ్‌నగర్ జిల్లా.


14 వ వారము
విజయా వారి
సర్వ పౌరాణిక చిత్రము.
"మాయా బజార్"
(తెలుగు)

ఎ.టి. రామారావు,
ఎ: నాగేశ్వరరావు,
రేలంగి,
సి. ఎస్. ఆర్.
సావిత్రి,
మరియు సూర్యకాంతం.

సాగర్ హైదరాబాద్
ప్యారడైజ్
సికింద్రాబాద్.
(ఎయిర్ కండిషన్డు)
నేడు 3 ఆటలు:
2-30, 6-0, 9-30 గం॥
మార్కండేయ- వరంగల్,
ప్రభాత్- నిజామాబాద్,
శ్రీరామ్- కొత్తగూడెం,
మెజిస్టిక్-మహబూబ్‌నగర్,
రోజ్ - కరీంనగర్,
సుందర్- ఖమ్మంమెటా,
ప్రేమ్ టాకీస్- నల్గొండ.



గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3280
1957 మే 10
శుక్రవారము


## సాంస్కృతిక సంస్థలు- ప్రభుత్వ సహకారము

మన రాష్ట్రములో సారస్వతము, సంస్కృతి, విద్య, విజ్ఞానములను ప్రచారము చేయుటకు కృషి చేయుచున్న సంస్థలు కలవు ఈ సంస్థలు నిర్మాణాత్మక దృక్పథములో ప్రశంసనీయముగా పనిచేయుచున్నవి. విద్యా విజ్ఞానములందు వెనుకపడియున్న మన రాష్ట్రములో విశేషించి తెలంగాణ ప్రాంతమున యిటువంటి సంస్థలయొక్క కృషి మిక్కిలి అవసరమైయున్నది. పూర్వపు హైదరాబాదు ప్రభుత్వము యీ కృషికి ఆర్థికముగా ప్రోత్సాహము నిచ్చుట జరుగుచుండెను. కాని హైద్రాబాదు విభజన జరిగి నూతన రాష్ట్రము యేర్పడిన తరువాత మారినపరిస్థితులలో యీ సంస్థలకు చేయవలసిన ఆర్థిక సహకారమునుగూర్చి ప్రస్తుత ప్రభుత్వము గమనించినట్లు కనపడదు. ఎందుకనగా తాత్కాలికముగా సిద్ధముచేయబడిన ప్రభుత్వ బజెటులో సాంస్కృతిక సంస్థలకు ఆర్థిక సహకారము యొక్క అవకాశాలు ఉన్నట్లు కనపడుటలేదు. ఈ సంగతిని మేము ప్రభుత్వము యొక్క దృష్టికి తీసికొని వచ్చుట అవసరమని భావించుచున్నాము.

సాంస్కృతిక సంస్థలు యిచ్చు సహకారమునుగూర్చి ఆర్థికమైన యిబ్బందులను పేర్కొనుట సమంజసము కాకపోవలదు. వ్యవసాయ ఆరోగ్యాది ప్రజాభికలకు యెంత ప్రాధాన్యము కలదో సాంస్కృతిక ప్రజాభికలకు గూడ అంతకన్న తక్కువ ప్రాధాన్యములేదని ఉద్ఘాటించవలసి యున్నది. ఈ సత్యమును ప్రభుత్వము గమనించ వలెనని మేము కోరుచున్నాము. సాంస్కృతిక అభివృద్ధి, జాతి యొక్క అభ్యుదయమునకు ముఖ్య ప్రాతిపదిక. అందుచేత సాంస్కృతిక సంస్థలకు సహాయముచేయవలెననికోరినప్పుడు ఆర్థికమైన ప్రతిబంధకాలను తెలుపుట సమంజసము కాదాలదు. పూర్వపు హైద్రాబాద్ రాష్ట్రములోని ఉత్తమ పద్ధతులను అవలంబించుటలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వెనుకాడవలసిన అవసరము లేదు. పూర్వపు ఆంధ్ర రాష్ట్రములోని నియమాలు కూడ యిందుకు అడ్డువచ్చుట సమంజసము కాదాలదు. నియమాలు మన సౌకర్యమునకు యేర్పాటు చేయబడినవి. ప్రభుత్వము ఆ నియమాలను తగిన రీతిగా, మారిన పరిస్థితులకు అనుగుణముగా మార్చుకొని పూర్వపు హైద్రాబాద్ రాష్ట్రములోని ఉత్తమ విధానాలను పరిగ్రహించుటలో ఆక్షేపణ ఉండకూడదు. ఈ సత్యమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గమనించ గలదని మేము కోరుచున్నాము.

తెలంగాణ బజెటు ప్రత్యేకముగా సిద్ధము చేయబడుచున్నది. ఒక వేళ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రములోని యితర ప్రాంతాలలో యీ పద్ధతిని ప్రవేశపెట్టుటకు యిష్టపడనియెడల తెలంగాణ ప్రాంతము మట్టుకైనను సాంస్కృతిక సంస్థలకు ఆర్థిక సహకారముచేయు పూర్వ హైద్రాబాదు ఉత్తమ సాంప్రదాయమును పాటించవలెనని కోరుచున్నాము.

మొన్ననగరములోని ఒకానొక సమావేశమున కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ నయూదీన్ మాట్లాడుచు సాంస్కృతిక రంగములో పనిచేయుచున్న సంస్థలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముకూడ సహాయము చేయగలదని ఆశించినారు. వారు తమ ప్రసంగములో "సాంస్కృతిక సంస్థలు కోరు సహాయములక్షలు మరియు కోట్లు కాదనియు, ఒక్కొక్క బాంబు నిర్మాణానికి యెంతయో డబ్బు ఖర్చు చేయబడుచున్న యీ కాలమున సాంస్కృతిక సంస్థలకు సహాయము చేయుటకొరకు కొన్ని వేలు ఖర్చుచేయుటకు అభ్యంతరము ఉండరా" దని చెప్పిన మాటలను మేము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు జ్ఞప్తి చేయుచున్నాము.

## రక్తపుపోటు తగ్గుపు

కొత్త రసాయనిక పదార్థం

క్లీవ్‌లాండ్, మే 9

క్లీవ్‌లాండు శాస్త్రజ్ఞులు ముగ్గురు కలిసి ఒక రసాయనిక పదార్థాన్ని తయారు చేశారు- ఇది సహజ సిద్ధమైన పదార్థం "అంగిటాటిన్" లాగానే ఉంటుందని వారు భావిస్తున్నారు- ఇది మూత్రపిండాలు దెబ్బ తిన్నవారులలో హెచ్చు రక్తపు పోటును కలిగిస్తుంది- డా॥ ఇర్విన్ హెచ్ పేజ్, డా॥ ఎఫ్- మెర్లిన్ బంపస్, డా॥ హాన్స్‌స్వార్జ్ ఈ ముగ్గురూ దీనిపైన తయారుచేసిన నివేదికలో ఎలుకలపైన, కుక్కలపైన గావించిన పరిశీలనలవల్ల ఈ కృత్రిమ "అంగిటాటిన్" అణుతత్వములనుండి పేరుపడ్డచిన దానిలో సమానమైన శక్తిగలదిగా కనుపించిందని పేర్కొన్నారు- ఈ డాక్టర్లు ఇప్పుడు ఈ అంగిటాటిన్‌వల్ల జరిగే క్రియకు ప్రతిక్రియ జరిపే రసాయనిక పదార్థాలను తయారు చేయగలమనుకొంటున్నారు. దానివల్ల కిడ్నీలు (మూత్రపిండాలు) చెడిపోయిన వారిలో హెచ్చురక్తపు పోటును అదుపులో పెట్టడానికి సాధ్యపడుతుంది.

## ఎందుకి ఎగబడుటం?

రాజనీతిలో నేడు శక్తి లేదు. భోగం వున్నది. వందల కొలది మంది దానికై స్వరాజ్యానంతరం యెగబడుతున్నారు. ఒక స్థానం కోసం యాభై - వంద దరఖాస్తులు వస్తున్నవి. వీరంతా సేవాపరాయణులేనా? అయితే ఆనందమే. ఇంకేమీ? భారతదేశము స్వర్గతుల్యము కాదా?

—వినోబా.

## వ్యత్యాసం లేదు!

హైద్రాబాద్, మే 8

కేంద్ర ప్రభుత్వం కోరకు కావలసినంత అహకారాన్ని పంపిస్తూ, తన రాష్ట్రానికి అలా ఎందుకు చేయడం లేదని ఒక ఆంధ్రప్రదేశ్ మంత్రి ప్రశ్నించగా "అంతగా వ్యత్యాసం లేదు మీది రెడ్డి ప్రభుత్వం, వారిది రెడ్ (కమ్యూనిస్టు) ప్రభుత్వం అని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం-వి- కృష్ణప్ప నేరు ఫలోక్తిగా అన్నాడు-

(యు-పి-ఐ-)

## పెద్దపులుల వధకు బహుమతి

హైదరాబాద్, మే 9

కరీంనగరం ఫారెస్టు డివిజన్ సిరిపిల్ల తాలూకాకు దాంగి, కోనారావుపేట వగైరా గ్రామాల పరిసరాలలో ఒకపులి మనుష్యుల్ని చంపివేయడం ఆరంభించింది- దీనివల్ల ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని తెలుస్తున్నది.

ఆదిలాబాదు జిల్లా మంచిర్యాల ఫారెస్టు డివిజన్ బెల్లంపల్లి పేట రేంజిలోని సోనాపూరు, దేవతూరు, తెంకటూరు పరిసరాలలో ఒకపులి ఒక మనిషిని చంపివేసినట్లు తెలుస్తున్నది.

కరీంనగరంజిల్లా ఫారెస్టు డివిజన్ జగిత్యాల తాలూకా కోడిమ్యాల రేంజిలోని కోడిమ్యాల, కానాపురం గ్రామాల పరిసరాలలో మరొక పులి ఒక మనిషిని చంపివేసినట్లు తెలుస్తున్నది- మరొకడు దానిచేతిలో పడి తప్పించుకున్నాడట అతడు జగిత్యాల గవర్నమెంటు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు.

ఈ 3 పులులను వేటాడిన వారికి పారితోషికపు రూపాయలు చొప్పున బహుమతి ఇవ్వబడగలదని నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది-

## రు. 10 వేల వధకం

సంగారెడ్డిలో పండ్ల పరిశోధన

హైద్రాబాదు, మే 9

పూర్వహైద్రాబాద్ రాష్ట్రంలో 1-4-1941 నుంచి ఫలముల పరిశోధక పథకం అనులబడుతున్నది. యీ పథకమునకు భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ సహాయం అభిస్తున్నది. 1957 మార్చి 31 వ తేదీన ఈ పథకానికి 15 సంవత్సరాలు నిండినవి. భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ పథకానికి సంవత్సరాలకుమించి ఇచ్చిన పథకాలకు సహాయం చేయదు- అయితే పథకానికి ఈ పథకాన్ని సంగారెడ్డి కేంద్రంలో కొనసాగించడానికి పూర్వపు హైద్రాబాద్ ప్రభుత్వం నిశ్చయించింది. ఈ పథకం 1-4 1957 నుంచి కొనసాగించబడడానికి మంజూరి ఇవ్వబడినది గనుక ఈ పథకం క్రింద తనిచేయడానికి నియమించబడే సిబ్బందికి ఆంధ్రశాస్త్రజ్ఞులను అనుసరించి వారికి జీతాలు యివ్వబడడానికి అర్హులు కాగలరు. అయితే ఈ పథకపు వ్యయమును లెక్కకట్టినప్పుడు మాత్రం హైద్రాబాద్ స్కేళ్ళను అనుసరించడమైనది. ఈ పద్ధతిని అనుసరించి దాఖలు చేయబడిన సవరించబడిన అంచనాలను ప్రభుత్వం ఆమోదించినది. రు. 10,244 వ్యయంతో యీ పథకాన్ని సంగారెడ్డిలో 1-4-1957 వ తేదీనుంచి ఒక సంవత్సరంవరకు కొనసాగించడానికి ప్రభుత్వం మంజూరీ ఇచ్చింది.

## ఆంధ్రలో కంకర రాతినిలవలు

న్యూఢిల్లీ, మే 9

తూర్పుగోదావరిజిల్లాలోని భద్రాచలం తాలూకాలో 300,200 టన్నుల కంకర రాతి నిలవలున్నట్లు భారత ప్రభుత్వ భూగర్భ పరిశీలన శాఖ ప్రకటించింది. మూడుబాయితీతూర్పు, దక్షిణ దిక్కులలో మూడు చోట్ల ఈ నిలవలు కలవు- ఈ నిలవలు వున్న భూభాగాల్లో మొత్తం 32 ఎకరాలు- ఆ శాఖ జరిపిన పరిశీలనలను బట్టి ఆ కంకర రాయి జాణ్యమైనదనీ, సిమెంటు తయారికి అది పనికి యోగపడుతుందనీ తేలింది.

## ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి మంత్రి జె. వి. నరసింగరావు

గారు మే 19 వ తారీఖులకు వెళ్ళి బుద్ధజయంతి ఉత్సవాలలో పాల్గొనగలరు.

# హిందూ ముస్లిం సమైక్యతకు చిహ్నమైన 1857 విప్లవం

## దేశభక్తికి మతవిశ్వాసాలు బలమిచ్చిన చారిత్రకమట్టమని ఆజాద్

న్యూఢిల్లీ, మే 9

"భారతదేశంలో అధికారాన్ని విజాతి ఒకటి హస్తగతం కావించుకొని దేశస్థులను గులామలు గాతయారు చేసిందన్న విషయం ప్రజలు గుర్తించిన కార్యాత ఆకాశం తరిగ్యాప్తమై 1857 లో భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి వాతావరణం విప్పడింది" అని కేంద్రవిద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేర్కొన్నారు.

1857 శతాబ్ద్యుత్సవ సందర్భంగా డా॥ ఎస్-ఎన్- సేన్ ప్రకటించిన "1857" గ్రంథానికి పీఠిక వ్రాస్తూ ఆజాద్ ఈస్టిండియా కంపెనీ మొట్టమొదటిలో గవాజుల పేరుమీద మొగల్ చక్రవర్తి పేరుమీద వ్యవహరిస్తూ వచ్చినందున చాలా కాలం వరకూ తమకుపట్టిన దాస్యస్థితిని భారతీయులు గుర్తించలేక పోయారని అన్నారు.

ఈ గ్రంథం రేపు లాంఛనప్రాయంగా రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌కు బహుకరించబడుతుంది.

1857విప్లవం, పరికొందరువ్యక్తుల ఆనంతస్తిపల్లకోకాక మొత్తంభారతీయ ప్రజలలో విప్లవిన విప్లవత నిస్పృహాభావం వల్లనే సంభవించిందని ఆజాద్ చారిత్రకాధారాలను బట్టి తమ పీఠికలో ప్రస్తావించారు.

1857 విప్లవం కక్షణమే విరాట్స్వరూపం దాల్చడానికి రెండు ముఖ్యకారణాలున్నట్లు పేర్కొనబడింది. భూస్వాముల ఆధిపత్యాన్ని తొలగించి రైతాంగాన్ని కంపెనీ ఆధీనంలోకి తెచ్చుకోడం ఒక కారణం, ఒక సంస్థానం తరువాత మరోసంస్థానాన్ని క్రమంగా కబళించడానికి అనుసరించబడిన దళారీ విధానం మరో కారణం. 1856 లో ఔధ్ సంస్థానం బ్రిటిష్ వారు అక్రమించుకున్నందున సాధారణంగా సైన్యంలోను ముఖ్యంగా బెంగాల్ సేనలలోను విప్లవభావం పొంచివుండడంలో సందేహమే మాత్రంలేదని ఆజాద్ వ్రాశారు అక్రమార్జన పూనిక తోడ్పాటునుపట్టి యీ విప్లవానికి కారణం కాదు; లోలోపల దాగిన అసంతృప్తి పెల్లుబుకడానికి అది వ్యాజమైందని ఆయన పేర్కొన్నారు.

అయితే 1857 స్వాతంత్ర్యసంగ్రామం జాతీయవాద శక్తుల విజృంభణమేనా అని ప్రశ్నించినప్పుడు పూర్తిగా కాదనలేము. నవీనభావం ప్రకారము జాతీయవాదాన్ని అర్థం చేసుకున్నట్లయితే నిజంగా విప్లవంలో పాల్గొన్నవారంతా దేశభక్తితో పాల్గొన్నవారే. కాని వీరికి ఒకవిప్లవాన్ని లేవదీయగలిగినంత బలం లేదు. ప్రజల విప్లవానికి సంసిద్ధులయ్యేయుందు దేశభక్తిని మత విషయకమయిన విజ్ఞప్తుల ద్వారా దృఢపరచడంజరిగిందని మౌలానాఆజాద్ అభిప్రాయం వ్యక్తపరిచారు.

ఎన్ని చారిత్రకాధారాలు పరిశీలించినప్పటికీ పూర్తిగా సేనలు, ప్రజలు కంపెనీ పరిపాలనను కూలదోయడానికి కుట్రకు ఉద్యుక్తులు చేసుకొని 1857 విప్లవాన్ని నిర్వహించారనడానికి అవకాశం కనబడడంలేదని ఆయన వ్రాశారు.

1857 లో భారతీయ విప్లవనాయకులు ఓడిపోవడానికి కారణాలను తర్కిస్తూ మౌలానా ఆజాద్ నాయకులుమధ్య విశాలభావం ఎన్నడూ లేదనీ పరస్పరం అనూయాగతులై ఒకరిమీద ఒకరు ద్వేషంతోనిండివేశారనీ ఇటీవల బ్రిటిష్ వారంతా తమ రాజనీతిపట్ల పూర్తి విశ్వాస పాత్రతను వ్యక్తం చేస్తూ పోరాడారనీ ఆజాద్ తమపీఠికలో వ్రాశారు.

1857 లో ఈ సందర్భంగా జరిగిన అత్యాచారాలు అమానుష కృత్యాలను గురించి ఆజాద్ వ్రాస్తూ భారతీయులే అక్రమాలు చేయలేదు, అక్రమాలు చేయడంలో బ్రిటిష్‌వారూ తీసిపోలేదు అన్నారు. ప్రతీకారం పేరుతో బ్రిటిష్‌వారు కావించిన ఘోరాలను బ్రిటిష్ చరిత్రకారులే కొందరు నిరసించారు-

1857 విప్లవం మాత్రం ఆ సమయంలో భారతీయులందుముఖ్యంగా హిందువులు ముస్లింలుమధ్యగలసంపూర్ణ ఐక్యతకు చిహ్నప్రాయమని మౌలానా ఆజాద్ వ్రాశారు. అప్పట్లో ప్రజలు మొగల్ చక్రవర్తికి పూర్తి విశ్వాసపాత్రతను వ్యక్తం చేశారు. మహారాష్ట్రులకు, మొగలులకు పాతకక్షలు ఎన్ని ఉన్నప్పటికీ నానాసాహెబ్ తాను మొగల్ ఆస్థానానికి చెందిన సుబేదారుగని ప్రకటించుకోడానికి వెనుకాడలేదని ఆజాద్ ప్రస్తావించారు-

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలోని ప్రధాన ఘట్టాలు

1957 స్వాతంత్ర్య ప్రథమ విప్లవ చరిత్రకు సంబంధించిన కొన్ని ప్రధాన ఘట్టాలు యీ క్రింద ఇవ్వబడుతున్నాయి:

1857 మే 9: ఆత్మత్రోవ్యుతూనిన లోటాలను మండ్లశోచీల్చ నిరాకరించిన 85 మంది సిపాయిలకుమీరట్‌లో కోర్టుమార్షల్ చేసి 10 సంవత్సరాల కారాగార శిక్ష విధించుట.

మే 10: మీరట్‌లో మూడు రెజిమెంట్లు తిరుగుబాటు — బంధితులైన సిపాయిల విడుదల, ఢిల్లీ మీద కవాతు.

మే 11: ఢిల్లీం సిపాయిలు ఆక్రమించుకొని బహదూర్షాను చక్రవర్తిగా ప్రకటించారు.

మే 19-31: షాజహాన్‌పూర్, ముజఫర్‌నగర్, అలీగఢ్, నాసిక్, ఇటావా, మయిన్‌పురీ, యారీక్, ఇజ్జ, నానికాబాద్, మథుర, లక్నో, బరేలీ, పాటలోన్‌పూరుల్లో విప్లవాలు.

జూన్ 1 5: మొరాదాబాద్, బాదాన్, అజంగఢ్, నీముచ్, కాశీ, కాన్పూర్, ఝాన్సీల్లో సంగ్రామాలు.

జూన్ 6: నానాసాహెబ్ కాన్పూర్ ముట్టడి.

జూన్ 7-8: ఝాన్సీ పతనం.

9-18: దారియాబాద్, ఫతేపూర్, నాగాంగ్, గ్వాలియర్, ఫతేగఢ్‌లలో విప్లవం.

జూన్ 26-27: కాన్పూర్‌లో నానాసాహెబ్ విజయం.

జూలై 1: ఇందోర్‌లో విప్లవం.

జూలై 12: ఫతేగఢ్‌లో జ్వాలాప్రసాద్, తిక్కాసింగ్‌ల దళాలకు నానాసాహెబ్ తమకు కలాయనం-

జూలై 16: కాన్పూర్ సంగ్రామం- టీకూర్‌కు నానాసాహెబ్ దళాల కలాయనం-

27: కున్వర్ సింగ్ చే అక్రమ విజయం-

ఆగస్టు 3: అక్రమాదీన బ్రిటిష్ వారి-

13. అలీగఢ్ పూర్‌లో కున్వర్ సింగ్ పరాజయం.

16: కాత్యాలోపేబిహార్‌లో ఓటమి-

సెప్టెంబరు 20: తిరిగి ఢిల్లీని బ్రిటిష్‌వారు కైవసము.

21: హుమాయూన్ గోరీపద్ద అహదుల్లా బ్రిటిష్‌వారికి లొంగుట.

22: బహదుర్షా మున్నగు కుటుంబాలను అరెస్టుచేసి కాల్చివేయుట-

అక్టోబరు 23: లక్నోను బ్రిటిష్ వారు తిరిగి స్వాధీనం చేసుకొనుట-

26: పాండే తీరంలో కాత్యాలోపే ఓటమి-

27: కాన్పూరునుండి బ్రిటిష్ వారిని తరిమి దాన్ని కాత్యాలోపే పట్టుకొనుట-

డిసెంబరు 6: మౌల్వీ కాంబెల్ కాత్యాలోపేను కాన్పూరునుండి తరుమట, ఝాన్సీ లక్ష్మీబాయితో కాత్యాలోపే చేరుట-

డిసెంబరు 9: కాల్పీయుద్ధం, కాత్యాలోపే పలాయనం-

1858 మార్చి 5: కాంపాలో తిరుగుబాటు-

మార్చి 21: లక్నో పూర్తిగా బ్రిటిష్ స్వాధీనం-

22. అలంగఢ్ కున్వర్ సింగ్ పతనం-

ఏప్రిల్ 1: 22 వేల సైన్యంతో లక్ష్మీబాయికి సాయం రాబోతున్న కాత్యాలోపే టాంతీరంలో పరాధూతుడగుట-

3 5: ఝాన్సీకోట పతనం-

23: బరేలీపూర్‌లో కున్వర్ సింగ్‌కు మరోవిజయం-

26. కున్వర్ సింగ్ మృతి-

మే 6: బహదూర్ ఖాన్ సుండి బ్రెయిల్లీ బ్రిటిష్ వశం-

మే23: కాల్పీలోరెండోయుద్ధం-

24: కాల్పీ పతనం-

జూన్ 1: గ్వాలియర్‌ను పట్టుకొని నానాసాహెబ్‌ను పీష్వా చేయుట.

జూన్ 17: గ్వాలియర్ ముట్టడి, ఝాన్సీలక్ష్మి మరణం, కాత్యాలోపే పలాయనం-

20: గ్వాలియర్ బ్రిటిష్ వశం-

ఆగస్టు 14: కాత్యాలోపే పరాజయం.

1859 జనవరి 21: సికర్ యుద్ధం. తాంతీ కాత్యాలోపే పరాజయం.

ఏప్రిల్ 7: కాత్యాలోపేను మోసగించి పైకి తీసుకుపోయుట.

ఏప్రిల్ 18: కాత్యాలోపే ఉరితీత.

## అణ్వాయుధ పరీక్షలు

ముందుగా రిజిస్టరు చేయించాలన్న ప్రతిపాదనకు సోవియట్ నిరాకరణ

లండన్, మే 9

అణ్వాయుధ పరీక్షలు జరిపేముందుగా అగ్రరాజ్యాలు సంయుక్త రాజ్యసమితికి తెలుపాలన్న బ్రిటిష్ ప్రతిపాదనను సోవియట్ యూనియన్ నేడు నిరాకరించినది. సమితి నిరాయుధీకరణ కమిటి సమావేశములో సోవియట్ ప్రతినిధి తమ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తిరస్కరించినట్లు తెల్లడిచేశాడు.

బ్రిటిష్ ప్రభుత్వపు ఈ ప్రతిపాదన అణ్వాయుధ పరీక్షలు నిషేధానికి గాని లేక కాత్యాచిరంగా ఆపడానికి కాని తోడ్పడేదిగా లేదని అందువల్ల దీనిని కాదు నిరాకరిస్తున్నట్లు తెలిపాడు- బ్రిటిష్ ప్రతినిధి సోవియట్ అనుసరిస్తున్న విధానంపై విచారాన్ని తెలియచ్చాడు- అణ్వాయుధపరీక్షలు ఎక్కడుపరిపేముందుగా రిజిస్టరు చేయించడం ఈ ఆయుధాల నిషేధానికి నిర్మాణాత్మక దర్శనాన్ని ఇందు సోవియట్ దేశం పాల్గొనగలదని కాదు అశించి నట్లు వీరభద్రాయ పడినారు.

## శ్రీ పి. వి. జి రాజు

లోకసభ సోషలిస్టుపార్టీ నాయకుడుగా ఎన్నిక

న్యూఢిల్లీ, మే 9

లోకసభలోని 8 మంది సోషలిస్టు సభ్యులూ యీరోజ సమావేశమై పార్లమెంటరీ సోషలిస్టుపార్టీ నాయకుడుగా శ్రీ పి. వి. జి. రాజును ఎన్నుకున్నారు.

ఇతర కార్యనిర్వహణాధికారులు: డిప్యూటీ లీడర్ బ్రిజ్‌రాజ్‌సింగ్; కార్యదర్శి అంధోనిపిళ్ళై, విప్- అశాసింగ్.

## బిహార్‌కు 40 లక్షల కేంద్రం గ్రాంటు

1956-57 సంవత్సరానికి మంజూరీ

న్యూఢిల్లీ, మే 9

1956-57లో ఆపత్కరపు కొరతగల ప్రాంతాలందు కాత్యతల అభివృద్ధి కార్యక్రమాలను అమలుజరపడానికి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం బిహార్ ప్రభుత్వానికి 40 లక్షల రూపాయల గ్రాంటును మంజూరు చేసింది.

ఈ ఉద్దేశం క్రింద బిహార్ ప్రభుత్వానికి కేంద్రంనుండి యిప్పటికి అందిన మొత్తం ఎనిమిదు. 20536000 లు.

అభివృద్ధి కార్యక్రమాల్లో రెండు ఇరిగేషన్ పథకాలు, 18 డ్రెయినేజి పథకాలు ఉన్నాయి. ఇరిగేషన్ కాలవల్ల లక్ష ఎకరాలకైనా నీరు అందక కాకలదు.

డ్రెయినేజి పథకాలకై 53.33 లక్షలు ఖర్చవుతుంది. వీటివల్ల 71930 ఎకరాలు సాగవుతాయి.

## మోటారు ట్రాన్స్‌పోర్టు పరిశ్రమ

జాతీయం చేయాలని ప్రభుత్వానికి అభ్యర్థన

విజయవాడ, మే 9

ఆంధ్ర మోటార్ ట్రాన్సుపోర్టు వర్కర్స్ ఫెడరేషన్ కార్యవర్గ గత శుక్రవారం సి- వి, నరసింహం అధ్యక్షతన 'సమావేశమై రాష్ట్రంలోని మోటార్ పరిశ్రమను జాతీయం చేయవలసినదిగా ప్రభుత్వాన్ని విశేషంగా కోరనీ రాష్ట్రంలో ప్రస్తుత లారీలను కనీసం సహకార సంఘాలలో వర్గీకరించాలని గూడా అభ్యర్థించినది.

ఈ కార్యవర్గం ఒక తీర్మానం మే 28వ మోటార్ ట్రాన్సుపోర్టు జాతీయీకరణ దినమును జరపవలసినదిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఆంధ్ర రాష్ట్రంలో మోటార్ పరిశ్రమను జాతీయం చేయడం వల్ల ఎన్ని కష్టనష్టాలు కలుగుతాయో వివరించి నిన్న హైద్రాబాదులో తీర్మానించినది-

## హైద్రాబాదు

కాటన్ టెక్స్‌టైల్ పరిశ్రమ

భారతదేశం 1926వ సం॥పు కార్మికుల యూనియన్ల చట్టం కింద నమోదు చేయబడింది. ఈ సంస్థ అధ్యక్షుడు, కార్యదర్శులుగా శ్రీ ఎస్-సత్యనారాయణ, పి శ్రీనివాసరావు గారు పనిచేస్తున్నారు.

## కొత్త లోకసభ సమావేశం

## నేడే ప్రారంభం

### స్పీకర్ ఎన్నిక, రాష్ట్రపతి ఎన్నికల ఫలితాల వెల్లడి కూడా

న్యూఢిల్లీ, మే 9

భారత స్వాతంత్ర్య ప్రథమ విప్లవ దినమైన మే 10వ తేదీ ఉదయం 11 గంటలకు కొత్త లోకసభ ప్రథమ సమావేశం ప్రారంభమౌతుంది. తాత్కాలిక స్పీకర్‌గా సేఠ్ గోవిందదాస్‌ను రాష్ట్రపతి నామినేటు చేశారు.

మే 11వ తేదీ సాయంత్రం 4గంటలకు కొత్త స్పీకర్ ఎన్నిక జరుగుతుంది- పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యవర్గం రేపునమావేశమై స్పీకరు పదవికి తమ అభ్యర్థిని నిర్ణయిస్తుంది. శ్రీ అనంతశయనమయ్యంగారే తిరిగి అభ్యర్థిగా నిర్ణయించబడవచ్చునని తెలుస్తున్నది. పోటీలుండవని కూడా అంటున్నారు. ప్రతిపక్షాల పోటీకి ఎవరికి నిలువరు.

రేపు జరిగే లోకసభ సమావేశములో కొత్తసభ్యులు ప్రమాణాలు స్వీకరిస్తారు. ఇంకో కార్యక్రమమేమీ జరగదు.

మండిక రామాపూర్ దాస్ భార్గవా (కాం) ప్రొఫెసర్ అంధారే (స్వ)లు కూడా సభ్యులుగా ప్రమాణ స్వీకారాలు చేయించవచ్చునని రాష్ట్రపతి నామినేటు చేశారు.

రాష్ట్రపతి ఉభయసభల సంయుక్త సమావేశంలో మే 13వ తేదీ ఉదయం 10 45 లకు ప్రసంగిస్తారు.

రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ఓట్ల లెక్కింపు రేపు ఉదయం పార్లమెంటు భవనంలో మొదలై మధ్యాహ్నం 1 గంటకు పెల్లడించబడగలదు- అనంతరం రిటర్నింగ్ ఆఫీసరు ఎన్- ముఖర్జీకి [illegible] చేరుతున్నాయి. [illegible] మరికొద్దిగా [illegible] ఎన్నికకవ్యతిరేకమైన [illegible] పార్లమెంటు భవనంలో మే 13వ తేదీ ఉదయం 8 గంటలకు రాష్ట్రపతి ప్రమాణస్వీకారం జరిపిస్తారు. ఇదివరకు రాష్ట్రపతి భవన్‌లోనే యీ ప్రమాణస్వీకారం జరిగేది- కాబట్టి 15 నిముషాల పాటు జరిగే యీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని టీవీలైనంతమంది ప్రజలు తిలకించడానికి వీలుగా యీ మార్పు ఉద్దేశించబడింది.

రేపు రాజ్యసభ సమావేశం ఉండదు. రాజ్యసభ సమావేశం మే13వ తేదీన ఉదయం 9 30 లకు ప్రారంభమౌతుంది- 23 మంది కొత్తసభ్యులు ప్రమాణాలు స్వీకరిస్తారు.

డిప్యూటీ స్పీకరు ఎన్నికకుఇంకా తేదీ నిర్ణయం కాలేదు.

నేటి రాత్రి

ఎ. వి. యమ్. వారి

'మిస్ మేరీ'

ప్రభాత్
హైదరాబాదు.
ప్యాలెస్
సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు.
3-0, 6-15, 9-30 గం॥

మరియు

అన్ని జిల్లాలలోను
కర్నాటక్ ఫిల్మ్స్ రిలీజ్.
Trupix


## "ఆంధ్ర, హైద్రాబాద్ హిందీ సంఘముల ఏకీకరణ"

చిత్తు నియమావళి
జూన్ 9 న పరిశీలన

హైదరాబాద్, మే 9

1956 జూన్ నెలలో హైదరాబాదు నగరమున ఆంధ్ర, హైదరాబాదు సంయుక్త హిందీ ప్రచార సమ్మేళనం జరిగి ఉండెను- రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్‌గారు ఆ సమ్మేళనమును ప్రారంభించి ఉండిరి- ఆ సమ్మేళన సందర్భమున దక్షిణ భారత హిందీ ప్రచారసభ, హైదరాబాదు శాఖలుగా పనిచేయుచున్న ఆంధ్ర, హైదరాబాదు హిందీ ప్రచార సంఘములను కలిపి వేయుటకు తీర్మానించబడినది- ఆ తీర్మానమును అమలులోనికి తెచ్చుటకై 1957 ఏప్రిల్ 28వ తేదీ సాయంత్రం హైదరాబాదు హిందీ ప్రచారసంఘ కార్యాలయములో రెండు సంఘముల సంయుక్త కార్యవర్గ సమావేశం జరిగెను- ఆ సమావేశంలో నియమావళిని తయారు చేయుటకు 12 మంది సభ్యులతో ఒక ఉపసంఘం నియమించబడినది- ఉపసంఘం సమావేశం మే 5వ తేదీ మధ్యాహ్నం సంఘ కార్యాలయములో జరిగినది- శ్రీ స్వామి రామానందతీర్థ ఎ. వి- నాగేశ్వరరావు, డా॥ యం- చెన్నారెడ్డి, రామకృష్ణధూత్, శ్రీర్ల బుచ్చన్న, ఆర్- యమ్- జోషీ, అంజనేయశర్మ, రాజగోపాలకృష్ణయ్యంగారలు సమావేశమునకు హాజరైనారు- చిత్తు నియమావళి ఏకగ్రీవంగా తయారు చేయబడినది- ఆ నియమావళి జూన్ నెల 9వ తేదీన జరుగనున్న సంయుక్త కార్యవర్గ సమావేశంలో పరిశీలింపబడగలదు.

# యు.పి. డిప్టీ స్పీకర్‌గా లోహియా పార్టీ అభ్యర్థి

## ఏకగ్రీవంగా ఎన్నికైన వైనం

లక్నో, మే 8

ఉత్తరప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా లోహియా సోషలిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ రామ్ జాగేశ్వర్ తిపాఠీ నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు- అతని కన్యాప్రతిపక్షాలు, స్వతంత్రులు బలపరిచారు- కాంగ్రెసు పి- ఎస్- పి- అభ్యర్థులు పోటీనుండి విరమించుకొన్నారు- శ్రీ త్రిపాఠీ తన నెల జీతాన్ని రు- 750 నుండి రు- 250 కు బాలంటరీగా తగ్గించుకొన్నారు-

## అస్పృశ్యతా నివారణ ప్రచారం

తూర్పు గోదావరిజిల్లాలో
ఆచార్య భన్సాలీచే

కాకినాడ, మే 9

హరిజన సేవక్ సంఘముజ్వారా తూర్పుగోదావరిజిల్లాలో అస్పృశ్యతా నివారణకై ఆచార్య భన్సాలీ పర్యటన సందర్భములో జిల్లా హరిజన సేవక్ సంఘముల ఆధ్వర్యమున కాకినాడ పురమందిరంలో ఇటీవల సభ జరిగినది.

శ్రీ కావలి రామసోమయాజులు గారు ఆచార్య భన్సాలీకి పథికులకు స్వాగత మిచ్చారు.

మహర్షి బులాను సాంబమూర్తి గారు సభకు అధ్యక్షత వహించారు.

ఆచార్య భన్సాలీ పథికులు వేసిన అనేక ప్రశ్నలకు ఇంగ్లీషులో అనర్గళముగా దీటుగా సమాధానాలు ఇచ్చారు.

ఆచార్య భన్సాలీ తన సమాధానములలో నేటి విద్యావిధానము బేసిక్ విద్యావిధానముయొక్క పాఠ్యపుస్తకలపై ఆధారమై యుండవలెనని చెప్పారు- కారీరక, మానసిక, బౌద్ధిక విశ్వాసము నకు తోడ్పడు బేసిక్ విద్యావ్యాప్తి దేశంలో చాలా అవసరమని కోరారు.

గ్రామాభ్యుదయ కార్యక్రమాలలో పనిచేయువారి జీవితవిధానము గ్రామీణుల జీవిత విధానములతో సమన్వయమైనప్పుడే గ్రామసేవకులు నచ్చిన పరాయణులైనప్పుడే గ్రామీణుల సహకారము లభించగలదని ఒక ప్రశ్నకు ఆచార్య భన్సాలీగారు సమాధానం చెప్పారు.

కొన్ని తరాలనుంచీ చివికి జీర్ణావస్థలోయున్న భారతగ్రామాల పునరుద్ధరణకు ఇంకా కొంతకాలం పట్టుననియు, ప్రభుత్వం యథాశక్తి కృషి చేయుటలో లోటు చేయుటలేదని చెప్పారు.

తరువాత అస్పృశ్యతా నివారణా పక్షకతను గురించి ఉపన్యసించారు.

ఒక్కప్రక్క సమాధానంచెబుతూ భూదానంక్రమణల ద్వారా కాని భూదానంవల్ల కాని లభించి భూములు పంతములలో నిరుపేదలైన హరిజనులను దృష్టిలో ఉంచుకోవటం అవసరమైనా నేటి సమాజంలో నిరుపేదలైన కష్టజీవులు అన్నితరాలవారిలో కూడా ఉన్నారన్న సంగతి మరవలేదని చెప్పారు.

## ప్రతిఒక్కరూ హిందీని నేర్వాలి

హిందీ స్నాతక సభలో
ప్రొఫెసర్ సైదీన్

హైదరాబాద్, మే 9

భారతదేశపు ఏ భాగానికి వెళ్ళినా మాను స్వరాష్ట్రంలోనే ఉన్నట్లు అనుభూతిని పొందుటకు జాతీయతా భావాన్ని పెంపొందించుటకు ప్రతిఒక్కరూ హిందీని నేర్వవలసి ఉన్నదని హిందీభాష దేశ ఐక్యత చిహ్నమని, కేంద్రపరిపాలనా మంత్రిత్వశాఖ కార్యదర్శి ప్రొఫెసర్ కె. జి. సైదీన్ పేర్కొన్నారు.

నిన్న ఇక్కడ హైదరాబాద్ హిందీప్రచార సభ ఆధ్వర్యంలో హిందీ స్నాతక ప్రసంగాన్ని చేస్తూ ప్రొఫెసర్ సైదీన్, హిందీ భాష పరిజ్ఞానంలో లేని ప్రాంతాలలో ఈ భాషావ్యాప్తికై ప్రచారం చేసే వారిమీద ఎక్కువ బాధ్యత కలదని వారు అక్కడి ప్రజలకు హిందీపైగల చెడు అభిప్రాయాలను పారద్రోలి ప్రాంతీయ భాషలకు హిందీ శత్రువు కాదని ఇది జాతిని అణచుటకు ఉద్దేశింపబడలేదని వారు గ్రహించేలా చేయాలని కోరారు. హిందీ సులభగ్రాహ్యంగా మధురంగా ఉండాలి అప్పుడే అది బహుళ ప్రజాదరాన్ని పొందగలదు. ఇతర భారతీయ భాషల నుండి మీలయినన్ని పదాలు తీసుకొని హిందీ పరిపుష్టం కావాలి. భాషా వివాదాలు విద్వేషాలు దేశ క్షేమానికు విఘాతకు భంగకరం అని అన్నారు-

క్షేమల సాంస్కృతిక జీవనంలో భాషలు ప్రధానపాత్ర వహిస్తాయని విద్యామంత్రిత్వ శాఖ కార్యదర్శి అన్నారు-

హిందీ ఉర్దూ వివాదాన్ని గూర్చి మీరు అనవసరభావనకు పైగా రెండు భాషల్లోను పదములు ఒకటేనని తెలిపారు.

హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులయిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తారు. స్నాతకోత్సవ సభకు శ్రీ కె. అచ్యుతరెడ్డి హైదరాబాదు హిందీ ప్రచార సభ అధ్యక్షులు అధ్యక్షత వహించారు.

## 1857 ఉత్సవాలు

సికింద్రాబాద్, మే 8

1857లో మొట్టమొదటగా మహారాణి లక్ష్మీబాయి తాత్యాతోపే నానాసాహెబ్ మొదలయిన వారి నాయకత్వాన విదేశీ పాలకులపై స్వాతంత్ర్యముకొరకు ప్రజలు తిరుగుబాటు జరిపి యిప్పటికి ఒక శతాబ్దము గడిచినది. ఆ పవిత్రవీరుల జ్ఞాపకార్థముగ ఆ మహాప్రజాతిప్లవ చిహ్నముగ మే11,12లలో సికింద్రాబాద్ మహబూబ్ కాలేజీ హైస్కూలు మైదానములో శతాబ్ద్యుత్సవాలు జరుపనిశ్చయించబడింది.

ఉత్సవములు మే 11 ఉదయం 8-30 గంటలకు శ్రీ తాళాశారిచే జరుపబడు పతాకారోహణముతో ప్రారంభమగును. ఆ నాటి సాయంత్రము ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఉత్సవములకు ప్రారంభోత్సవము చేయుదురు. అంధ్రశాసన సభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు జాతీయసభకు అధ్యక్షత వహింతురు. శ్రీ రావినారాయణరెడ్డి మొదలగువారు ఉపన్యసింతురు. ప్రముఖ విద్యావేత్తలు రాజకీయనాయకులు ఇందు పాల్గొందురు ఇంతేగాక 1857 నాటి వీరులకు సంబంధించిన అనేక వైజ్ఞానిక వినోద ప్రదర్శనములుకూడా జరుగును.

## కంటింజన్సీ బిల్లు వచ్చే సమావేశంలో

హైదరాబాద్, మే 9

ఆంధ్రప్రదేశ్ కంటింజన్సీ ఫండ్ బిల్లును రాష్ట్ర శాసనసభ వచ్చే సమావేశంలో పరిశీలిస్తుందని స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

## మహాపురుషుల ఉన్నతాదర్శాలు

సాధనకు అంతా కృషిచేయాలి
అని డా॥ కె ఎన్. రావు

హైదరాబాద్, మే 9

మహాపురుషుల పద్ధతులు అనుసరించుకొనడం కేవలంలాంఛన ప్రాయంగా కాక వారు తమ జీవితాలు ఏ ఉన్నత లక్ష్యాల సాధనకు అర్పించారో వాటిని సాధించుటకు మనం కూడా కృషిచేయాలి అని మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డా॥ కె- ఎన్- రావు నిన్న సాయంత్రం రెడ్‌క్రాస్ ఉద్యమం ప్రారంభించినట్టి హెన్రీడునాట్ 120 వర్ధంతి సందర్భంలో పేర్కొన్నారు.

సుల్తాన్‌బజారులోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఈ సమావేశం జరిగినది.

రెడ్‌క్రాస్ ఉద్యమం తొలి ప్రపంచయుద్ధ సమయంలో బయలుదేరింది. అప్పటినుండి ఒక్కయుద్ధం మాత్రమే కాక భూకంపాలు, వరదలు, తుఫానులు మున్నగు అనర్థాలు సంభవించినప్పుడు రెడ్‌క్రాస్‌వారు బాధితులకు సేవచేయడం తమ కర్తవ్యంగా పెట్టుకున్నారు. ప్రపంచ వ్యాప్తమగు ఈ ఉద్యమానికి ఎక్కువ ప్రోత్సాహమును ఇవ్వాలని ఈ సమావేశంలో కోరబడినది. ఇందు శ్రీయతులు అనంతరామన్, నార్టన్ మున్నగువారు ప్రసంగించారు.

## హైదరాబాద్ నగర ఆహార పరిస్థితి

కేంద్ర ఆహార ఉపమంత్రికి
వివరణ

హైదరాబాద్, మే 9

హైదరాబాద్ నగర కాంగ్రెసు కమిటీ ఆహార సబ్ కమిటీ ప్రతినిధి వర్గం శ్రీయతులు కండిత్ నరేంద్రజీ, భరతశేఖర్ సాంఘీ, ఎన్.పి. జైస్వాల్, కేశవప్రసాద్ మిశ్రా, ఎర్రం సత్యనారాయణ, జి. అర్జున్ మహారాష్ట్ర కేంద్ర ఆహార ఉపమంత్రి ఎం- వి- కృష్ణప్పను కలసి హైదరాబాద్ నగర ఆహార పరిస్థితిని వివరించారు- ఇక్కడ ఆహార ధాన్యాల ధరలు పెరగడంవల్ల ప్రజల ఇబ్బందులు హెచ్చుతున్నవని వివరిస్తూ ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

శ్రీ కృష్ణప్ప హైదరాబాదు ఆహార పరిస్థితి సవివరంగా విచారిస్తున్నానని కేంద్రప్రభుత్వం గోధుమ మున్నగు ధాన్యాల నిలువల విడుదల చేయగలదని దానివల్ల పరిస్థితుల ఉద్ధృతం తగ్గగలదని ఈ ప్రతినిధివర్గానికి తెలిపారు- విద్యార్థులు మూర్చి వీరు ఆంధ్రప్రదేశ్ మంత్రులు ప్రారంభమని ఈ విడుదుంటలు జాగా పండినవని కొద్ది రోజుల్లో పంట అందిన పరిస్థితులు చక్కబడగలవని అన్నారు. జొన్నల పరిస్థితిని గూర్చి కూడా చర్చించారు.

## గుప్తేశ్వర్ వద్ద విమాన ప్రమాదం

కలకత్తా, మే 9

కోరాపుట్టి వద్దగల తూర్పు కనుమల్లో మంగళవారం సాయంత్రం నాల్గుగంటలకు ఒక విమానం ప్రమాదానికి గురైంది. కాని ఆ విమాన మెక్కడిదో తెలియరాలేదు. మధ్యప్రదేశ్-ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దులలో బస్తర్ వద్దగల గుప్తేశ్వర్ నమీపాన యీప్రమాదం సంభవించినట్లు కోరాపుట్టి జిల్లా మేజిస్ట్రేట్ ద్వారా తెలియవచ్చింది.

వివరాలు తెలియరాలేదు.

## రేడియో

హైదరాబాద్
411.0 మీటర్లు (730 కిలోసై)
శనివారం, మే 11

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 (తె-వా), 7-15 ఎన్- రామకృష్ణ అయ్యర్, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8 30ఆరిఫ్ రవూఫ్:ఘజల్, 8-45 సుగమ్ సంగీత్ (ఎ-భ), 9 00 వ్రసారనసూచి-

మ॥ 12 30ఫిల్మ్‌గానా(భ), 12-50 మ-వా, 1 00 వనితా వాణి, 1 30 ఫిల్మ్ గీతాలు (భ), 1-50 తె-వా, 2-00 వ్రసారనసూచి.

సా॥ 4-00 బాలానందం, 4-30 వ్రసార నసూచి-

5-30 ఎమ్- ఎస్ సుబ్బలక్ష్మి వారి 5 45 కర్ణాటక సంగీత కచేరి, 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6 15 ఎం. అంబుజవల్లి, 6-30 గాయనీమ, 7 00 తె-వా, 7-15 గాయనీమ, 7 30 రూపక ప్రదర్శనం: నటుడు ప్రసంగము, 7-45 ఆరిఫ్ రవూఫ్:ఘజల్, 8 00 విశ్వ విద్యాలయ విద్యార్థులకు శాస్త్రీయ ప్రసంగము, 8-15 సంస్కృత కార్యక్రమము (హిందీ), 8 30 రేడియోస్కూల్ (హిందీ), 8-40 విశాఖ సంగీతం (ఎ-భ); 8-45 ప్రసంగము (ఉర్దూ), 9 00 ఆం-వా, 9-15ఉ-వా, 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమం, 11 00 వ్రసార నసూచి-

విజయవాడ
357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6 35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని: నిలయ విద్వాంసులు, 7 00 తె-వా, 7-15 పాటలు, 8 00 ఆం-వా, 8-15 ప్రసార నసూచి.

మ॥ 1-00 వనితావాణి, 1-30 వాద్యసంగీతం (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2 00 ప్రసారనసూచి.

సా॥ 5-30 ఉ-తె-సుబ్బన్నాయ్యం, 6-00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రూపక ప్రదర్శనము: నటుడు ప్రసంగము, 7-45 ఫిల్మ్‌గీతాలు (భ), 8-00 జి. కె. సుబ్బన్నాయ్, 8 30 రేడియో న్యూస్ రీల్, 8-40 గీత మంజరి (భ), 9 00 ఆం-వా, 9-15 రాగప్రస్తారము: వీణ, 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమము, 11-00 ప్రసార నసూచి-


13 వ మహత్తర వారము

దినదిన ఖ్యాతిగాంచుచున్న ఉత్తమ చిత్రం

ఫిలిమ్‌స్థాన్ వారి

'పేయింగ్ గెస్ట్'

తా॥ దేవానంద్, నూతన్, నుభాషిణి, నజ్జన్, జాగిర్‌దార్ యాకుబ్.

దర్శకత్వం:- సుబోధ్‌ముఖర్జి. సంగీతం:- ఎస్. డి. బర్మన్.

అశోక్ హైదరాబాద్.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥

(Cima) ఫిలిమ్‌సాన్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.



నేడే చూడండి.
సా॥ 6-0, 9-30 గం॥

"పెంకి పెళ్లాము"

[తెలుగు]

తక్కువ రేటుతో నూతనముగా తెరువబడిన

నూర్ మహల్ టాకీసు

కాచిగూడ స్టేషనువెనుక,
ఫోన్: 5667.

Bahar



నేడు స్త్రీలకు ఆఖరి రోజు.

సోవియట్-ఎగ్జిబిషన్

మరియు

ఫిలిమ్స్

చూచుటకు స్త్రీలకు తుదీ అవకాశము

ఎ. పి. హెచ్. అండ్ హెచ్. పి. ఎగ్జిబిషన్

ముకరంజాహిల్స్ - హైదరాబాద్.



మదీనదర్‌బార్ అగర్ బత్తి

రిజిస్టర్డ్
అనారోగ్యముల
బత్తీలకంటే
శ్రేష్ఠమైనది



4 వ మహత్తర వారం

సిప్పి ఫిలిమ్స్ వారి

"మిస్టర్-X"

తారలు: అశోక్ కుమార్, నళినిజయవంత్, ప్రాణ్, జానివాకర్, హెలన్.

సంగీతం; యస్. దత్తా. దర్శకత్వం: నమూభాయ్‌వకీల్.

ప్యాలెస్ హైదరాబాదు. మనోహర్ సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

మరియు పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్.

Trupix (రిజర్వ్ రిలీజ్)



టెండరు నోటీసు

హైదరాబాద్ (ద) ఉప్పల్‌రోడ్ యందు రీజనల్ రీసర్చి లేబొరేటరీస్ వద్ద 40'X40'X50' (లోతు) కొలతలు గల ఒక బావిని తవ్వుటకుగాను ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ అండ్ పి. పి. డబ్ల్యు. జి. అంగీకరించబడిన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అందనా చేయబడిన మొత్తము రు. 25, 437/-

టెండర్లు ఎర్నెస్టు పైకము నగదు రు. 509/-లు డైరెక్టరు రీసర్చి లేబొరేటరీస్ హైదరాబాద్ (ద) వారికి 1957 సం॥ మే నెల 16వ తేదీ గాని లేక అంతకు ముందు గాని సా॥ 1-30 గం॥ కు అందచేయవలెను. నియమిత టెండరుఫారములు డైరెక్టర్ రీసర్చి లేబొరేటరీస్ హైదరాబాద్ వారి కార్యాలయమునుండి రు. 10/-లు చెల్లించిన పొందగలరు. ఈ పైకము వాపసుఇవ్వబడదు. శుక్రవారములు గవర్నమెంటు శెలవు రోజులు మినహా మిగతా రోజులలో కార్యాలయము పనిచేయు వేళలయందు పైవారి కార్యాలయమున ఎస్టిమేటు వివరములు గల ప్లానును పరిశీలించవచ్చును.

- సం॥ యస్. హుస్సేన్ జహీర్.
డైరెక్టరు.



4 వ మహత్తర వారం

భారతీయ చలనచిత్రములలో యిట్టి చిత్రమును ఎన్నడు చూచి యుండరు.

నేడే తప్పక చూడండి.

గురుదత్ వారి 'ప్యాస'

తారలు: గురుదత్, మాలాసిన్హా, కుమ్‌కుమ్, రహమాన్, వహీదారహమాన్, జానివాకర్.

దర్శకత్వం: గురుదత్.
సంగీతము: యస్. డి. బర్మన్.

జమ్‌లుడ్ హైదరాబాదు. అజంతా సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: - 3-30, 6-30, 9-30 గం॥

మోహన్ కొరంగాబాద్. నవయుగ్ లాతూర్.

Trupix. రూతమ్ పిక్చర్స్ విడుదల.



2 వ మహత్తర వారము.

ప్రతివారు తప్పక చూడవలసిన చిత్రం.

శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ వారి

'కడుపు చల్లని తల్లి'

(తమళము తెలుగు వ్యాఖ్యానముతో)

తారాగణం: భానుమతి, సావిత్రి, శివాజి గణేశన్, నంబియార్, సారంగపాణి.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

(Trupix) నేడు 3 ఆటలు:- 2 30, 6-0, 9-30 గం॥ (వ్రసిద్ధ విడుదల)



6 వ మహత్తర వారం.



శంకరం:

తండ్రి భద్రయ్యను చూస్తే హడలి పోతాడు. కనకనే భార్యతో ఎడబాటు. తన బ్రతుకు అసమర్థపు బ్రతుకైనా ఆలిని మాత్రం బలిచేయబోతాడు.

సారథి చిత్రం "పెద్దరికాలు"

తా॥ అంజలి- జగ్గయ్య- రేలంగి- గిరిజ- చిరుమాధ్యు- డా॥ గోవిందరాజులు.

దీపక్ మహల్ హైదరాబాదు. ప్యారమౌంట్ సికింద్రాబాదు. రాజరాజేశ్వరి

నేడు 3 ఆటలు. 2-30, 6-0, 9-30 గం॥

[Cima] నవయుగ రిలీజ్.

చరిత్రలో వచ్చుచున్నది

అద్భుత సాహస కృత్యములు, మహత్తు గుట్టులు మనోవనులతో ప్రపంచాని ఆకర్షించు చిత్రము, వర్ణనాతీతమైన సరికొత్త మనోహర సన్నివేశములు

అందించు పిక్చర్స్

'మహర్షి మందలి'

(తెలుగు)

[తెలుగు]

శ్రీ అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, గిరిజ, సూర్యకళ, రమణారెడ్డి & పి. ఎస్. ఆర్.

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య

త్రిపరి మూర్తులు:-

దీపక్ మహల్ కమల్ రాజేశ్వర్

హైదరాబాద్: హైదరాబాద్. సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి ప్రభాత్ హనుమాన్

వరంగల్. నిజామాబాద్. రాయచూర్

(Trupix) ఫ్రమియర్ రిలీజ్.



ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆబాల గోపాలము ఎదురు చూచుచున్నది.

వినోదప్రియులు, ఉల్లాసములలో మిమ్ముల ఆనందపరచు అద్భుత చిత్రము.

ఒకే పర్యాయము:

మినర్వా చౌదరి

సికింద్రాబాదు. వరంగల్.

పూర్ణా పిక్చర్స్ విడుదల.


Edited Published Printed by Sarathamma Reddy MA at the Golkonda Publications Ltd. [illegible] Hyderabad Dn

## నేటివార్తలు

సుల్తాన్‌బజార్ పోలీసుగారి వెంకటేశం కమీషనర్ నేరము నెం. 4911 (గ్రామీణ రేట్లు)

హైదరాబాద్, 9-5-1957

125 కేజీల పట్టణ ప్రమాణము

| | | |
|---|---|---|
| గోధుమ విత్తనం | 52-0-0 | 55-0-0 |
| సాంబమసూరి | 56-0-0 | 59-0-0 |
| సాంబమసూరి | 64-0-0 | 67-0-0 |
| సాంబమసూరి | | |
| మూకలు | 38-0-0 | 42-0-0 |
| వరంగల్ సాంబా | | |
| వరంగల్ సాంబా | 64-0-0 | 69-0-0 |
| కందులు పెద్దవి | 46-12-0 | 48-0-0 |
| కందులు చిన్నవి | | 43-6-0 |
| మినుములు | 65-0-0 | 68-0-0 |
| పెసలు | 43-0-0 | 43-8-0 |
| నెల్లం | 32-0-0 | 38-0-0 |
| నెల్లజొన్నలు | 44-0-0 | 52-0-0 |
| నువ్వుజొన్నలు | 41-0-0 | 41-8-0 |
| మిరపకాయలు | 100-0-0 | 135-0-0 |
| ఆనుపు | 45-0-0 | 48-0-0 |
| పెసర్లు | | 46-0-0 |
| పల్లిగడ్డ కొ | 10-0-0 | 13-0-0 |
| చింతపండు కొ | 32-0-0 | 40-0-0 |
| తెల్లనువ్వులు | 100-0-0 | 115-0-0 |
| ఇలాతిలలుక ది (నం 1.8) | | |
| బోధన్ శర్కరి (నం 1.8) | 95-0-0 | |
| పెద్దకందిపప్పు | | 60-0-0 |
| చిన్నకందిపప్పు | 56-0-0 | 58-0-0 |
| శనగపప్పు | 53-0-0 | 58-8-0 |
| పెసర పప్పు | | 66-0-0 |
| మినుప పప్పు | | 91-0-0 |
| లంకపిండి | 47-0-0 | 49-0-0 |
| తులసలు | | |
| అముదాలు | 73-0-0 | 74-0-0 |

40 కేజీల ప్రమాణము.

| | | |
|---|---|---|
| నెయ్యి | 120-0-0 | 130-0-0 |

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు ప్రాయించినాము- గిట్టిన వరకు పంపవచ్చును- తెలియజేయవచ్చును-

## హండీ బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్

టెలిఫోన్ నం. 4890.

హైదరాబాదు, మే 9

| | |
|---|---|
| బంగారం | 105-12-0 |
| అశోకచక్ర | 106-4-0 |
| నవరసు | 70-0-0 |
| తెండి 100 తు- | 185-0-0 |
| చిల్లర తు- 1 కి- | 1-14-9 |

## హైడ్రోజన్ బాంబు ప్రయోగాలు

### బ్రిటిష్ మహిళల వ్యతిరేకత

లండన్, మే 9

పసిఫిక్‌లో బ్రిటన్ హైడ్రోజన్ బాంబు పరీక్షల జరపరాదని కోరుతూ మహిళా జాతీయ సమితి నాలు పక్షముల కాలపరిమితి కలిగిన ఒక పత్రం సమర్పించింది. పదస్కరం అయిదు వేల పేరు నూరు పైగా సంతకాలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. బ్రిటిష్ మహిళలంతా ఇట్టి బాంబుల ప్రయోగాలవల్ల జీవనానికి గొప్పనష్టం వాటిల్లగలదని కాబట్టి ఈ ప్రయోగాల ఆపవలెనని విజ్ఞప్తి చేశారు. వీరు ఈ సంకల్పంతో ఆదివారంనాడు ఒక సభకూడా జరపబోతున్నారు.

## కల్లుగీత పారిశ్రామికుల సమావేశం

చౌటుప్పల, మే 9

చౌటుప్పలలో 45 రోజుల 50 మంది కల్లుగీత పారిశ్రామిక ప్రతినిధులు శ్రీ నిమ్మల రామయ్య, తాలూకా కాంగ్రెసు కమిటి మిర్యాలగూడెం గారి అధ్యక్షతన సమావేశమైనారు. తంగెడుపల్లికి అదేరోజు శిక్షణ శిబిర ప్రారంభోత్సవము చేయుటకై విచ్చేసిన గౌ॥ శ్రీనివాస సంజీవరెడ్డి గారికి ఒక మెమోరాండమును శ్రీ సి- వి. గౌడ్ తాలూకా కల్లుగీత పారిశ్రామిక సంఘం రాయన్న పేటగారు సమర్పించిరి-

## వేసంగి హిందీ తరగతులు

విజయవాడ, మే 9

హిందీ ప్రేమీ మండలి, విజయవాడ ఆధ్వర్యమున విజయవాడలో పలు పరీక్షకేంద్రములందు ఉచిత వేసంగి హిందీతరగతులు ప్రారంభించబడినవి- ఈ సందర్భమున సమీపమందల శ్రీరామాలయంలో తి- 6-5-57 సాయంకాలం, శ్రీకోటేశ్వర వెంకటరామారావుగారి అధ్యక్షతను పెద్దబహిరంగసభ జరిగినది. ఆంధ్ర రాష్ట్ర హిందీప్రచార సంఘ కార్యదర్శి శ్రీ అన్నవరపు రామకోటయ్య కృష్ణమ్మగారు తరగతుల ప్రారంభోత్సవం చేసిరి. శ్రీ వెంకటాచార్యులు అధ్యాపకులుగ నియమింపబడిరి-

## హిందీ ప్రచార సభ

గోదావరి, మే 9

5-5-1957 నాటి సాయంకాలము స్థానిక పాఠశాల ప్రచారంలో హిందీ ప్రచారసభ, పరీక్షా కేంద్ర వ్యవస్థాపకులను ఎస్-యల్- స్వామిగారి అధ్యక్షతన సమావేశము జరిగినది.

శ్రీ పరాంకుశము సీనయ్యగారు హిందీ భాషా విశిష్టతను సోదాహరణముగా తెలిపారు. హిందీ ప్రచార సభ మరియు స్థానిక కేంద్ర వ్యవస్థాపకుల కృషి ప్రశంసనీయమైన దనియు పరీక్షలలో పాల్గొనిన అభ్యర్థుల అభినందిస్తూ రామన్న పరీక్షలలో పాల్గొన గోరు బీదవారు 4 మందికి పరీక్షా రుసుము చెల్లిస్తామని ప్రకటించారు. శ్రీ పి- పెంటయ్యగారు హిందీ విశారద పరీక్షకు సంబంధించిన పాఠ్య పుస్తకములను బీద విద్యార్థుల కొరకై కేంద్రమునకు దాన మొసర్చిరి. శ్రీ వెంకటయ్యగారు కూడా మరికొన్ని పుస్తకముల కేంద్రమునకు దానమిచ్చిరి.

## పెరికజన మహాసభ

వరంగల్, మే 9

వరంగల్ జిల్లా పెరికజన మహాసభ సర్వసభ్య సమావేశం డా॥ వి. వీరభద్రరావుగారి ఇంటిలో జరిగినది- ఈ సమావేశానికి జిల్లాలోని పలుప్రాంతాలనుండి దాదాపు 100 మంది ప్రతినిధులు హాజరయినారు.

ఈ సమావేశంలో సహకార సంఘమును (కనకసార) నడిపించుటకూ, పేద విద్యార్థులకు ఉచితవసతి కల్పించుటకూ, రాజేశంగారి స్మారక భవన నిర్మాణమునకు గాను తీర్మానములు చేయబడినవి.

తర్వాత జిల్లా సంఘం, మరియు పట్టణ సంఘ ఎన్నికలు జరిగినవి-

జిల్లా సంఘమునకు శ్రీ నల్లపు పిచ్చయ్యగారు (మహబూబాబాద్) అధ్యక్షుడు శ్రీయుతులు వెంకటరాములు [జనగాం] యం. యాదగిరి [వరంగల్లు] : కార్యదర్శులు-

పట్టణ సంఘమునకు శ్రీ యాదగిరిగారు కార్యదర్శిగా ఎన్నుకొనబడినారు.

జనసహకార పారిశ్రామిక సహకార సంఘమునకు శ్రీ నల్లపు పిచ్చయ్య అధ్యక్షులు శ్రీ వెంకటరాములు కార్యదర్శిగా ఎన్నుకొనబడినారు.

## ఎ. ఐ. ఆర్. కొత్త స్టుడియోలు

### నేటినుండి ప్రసారాలు ప్రారంభం

న్యూఢిల్లీ, మే 9

కొత్త ప్రభాకరమైన భారత స్వాతంత్ర్య పథకము ప్రకారము ఈ రోజు (మే 10) వ తేదీ నుండి ఆలిండియా రేడియో హైదరాబాద్ స్టేషన్ వరంగల్‌ని మాత్రమే కాకుండా మిగిలిన ప్రాంతాలకు కూడా ప్రసారాలు చేయబడుతుంది. ఈ విధంగా నూరు శాతం కార్యక్రమాలు ప్రసారం అవుతాయి. ఇట్టి బ్రిటిష్ మహిళలంతా ఇట్టి బాంబుల ప్రయోగాలవల్ల జీవనానికి గొప్పనష్టం వాటిల్లగలదని కాబట్టి ఈ ప్రయోగాల ఆపవలెనని విజ్ఞప్తి చేశారు. వీరు ఈ సంకల్పంతో ఆదివారంనాడు ఒక సభకూడా జరపబోతున్నారు.

## పటమట గ్రామస్థుల మెమోరాండం

విజయవాడ, మే 9

పటమటపేటలో పాఠశాలకు అవసరమయ్యే భవనమునిర్మాణ వస్తుసామగ్రి నిమిత్తం 10 వేల రూపాయలను మంజూరు చేయవలసిందిగా గ్రామస్థులు విద్యామంత్రి శ్రీ ఎన్. వి. పి. పట్టాభిరామారావుకు ఒక మెమోరాండంద్వారా విజ్ఞప్తి చేశారు. భవనమునిర్మాణానికి ప్రభుత్వానందుకు 10 వేలరూపాయలను కాయిదాద్వారా తడకటం గ్రామస్థులు సంసిద్ధతను తెలియజేశారు.

## డి. బి. ఆర్. మిల్స్ వివాదం

హైదరాబాద్, మే 9

హైదరాబాదులోని డి-బి-ఆర్-మిల్స్ యజమానులూ, కార్మికులకు మధ్య వివాదాన్ని పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని పారిశ్రామిక న్యాయ విచారణ సంఘానికి నివేదించడమైనది. మిల్లు కార్మికులు 1955 56 వ సంవత్సరానికి అదనపు జీతము కోరుతూ వివాదంలోనూ, వాచ్, వార్డు సిబ్బందికి వెంకటకంటే ఎక్కువ సంఖ్యలో దస్తులు ఇచ్చే విషయంలోను యీ వివాదం ఏర్పడింది.

## ఇరిగేషన్ మంత్రి

### నిజాంసాగర్ పర్యటన

హైదరాబాద్, మే 9

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి జె- వి- నరసింగరావు మే 14 వ నిజామ్‌సాగర్‌కు వెళ్ళుతారు. నిజామాబాద్ మెకానికల్ ఛీఫ్ ఇంజనీరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కలక్టర్లు ఎమ్-ఎల్-ఎ లు, ఎం-పి-లతో నిజాంసాగర్ ప్రాజెక్టు పోచారం చెరువుక్రిందగల ఇరిగేషన్ సమస్యల గూర్చి చర్చించిన తర్వాత అమ్మూరుకు వెళ్ళగలరు.

15 వ తేదీన వీరు బోధంపాడ్, కడమ్, నిర్మల్‌లకు వెళ్ళి హైదరాబాద్‌కు తిరిగి రాగలరు. నిర్మల్ విద్యుచ్ఛక్తి పథకానికు ప్రారంభోత్సవం చేస్తారు.

## కొలంబియా అధ్యక్ష పదవి

బొగోటా, మే 9

లెఫ్టినెంట్ జనరల్ గస్టావో రోజాపిల్లా నిన్న కొలంబియా అధ్యక్షతకు నాలుగేండ్ల పరిమితిపై ఎన్నుకోబడ్డాడు. 1958లో యాతన పదవీ పరిమితి ప్రారంభమౌతుంది.

కొలంబియా నేషనల్ కాంగ్రెస్ పరిషత్తువారు అతనికి అనుకూలంగా 77 ఓట్లు వేశారు. వ్యతిరేకంగా ఎవరూ ఓటు చేయలేదు.

ఓటింగ్‌ముందు 13 గురు ప్రతినిధులు పోలును విడిచిపోయారు.

## జార్జి బ్లేకర్

లండన్, మే 9

బ్రిటిష్ ట్రెజరీ చీఫ్ ఇనఫర్మేషన్ ఆఫీసర్ జార్జిబ్లేకర్ భారతదేశంలోని బ్రిటిష్ హైకమీషనర్ కూలింగ్ మేగ్‌డోనాల్డుకు అర్థికసలహాదారుగాను, దక్షిణాసియాలో బ్రిటిష్ ట్రెజరీ ప్రతినిధిగాను నియమించబడినాడు.

## కేంద్రం నబ్బిడి ఇస్తేనే వాక డిపోల ఏర్పాటు

### విజయవాడలో వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి విలేకరుల విజ్ఞప్తి

విజయవాడ, మే 9

ఆహార ధాన్యాల ధరలు పెరిగిన పరిస్థితి దృష్ట్యా దళారీ ధరల దుకాణాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ 2) కేంద్ర మంత్రి నగర పౌరుల తరపున రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డికి ఆదివారం రాత్రి) ఒక మెమోరాండం సమర్పించబడింది.

ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన శ్రీ తిమ్మారెడ్డి కమ్యూనిస్టు నాయకులు తిమ్మన పోతరాజు, టి వెంకటేశ్వరరావు, పి. రామారావు, ఎస్. అప్పారావు మున్నగువారు కలిసి మెమోరాండం అందజేశారు. కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన రెండు వందల మంది దళుక ధాన్యాల దుకాణాలను తెరవాలని నినాదాలు చేస్తూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి బసచేసిన అతిథి గృహంవద్దకు ఊరేగింపు తీశారు.

దళుక ధరల దుకాణాలు తెరువాలంటే కేంద్రంనుండి అందుకుగాను నన్నీకీ లభిస్తే తప్ప వీలులేదనిమంత్రి శ్రీతి మ్మారెడ్డితనకు సమర్పించబడిన మెమోరాండానికి జవాబిస్తూ స్పష్టం చేశారు.

విజయవాడ దాని పరిసరాలలో ధాన్యాల ధరలు పెరిగిన సమస్యను మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చర్చించి ఏమైనా కడప, కర్నూలు జిల్లాల్లో ప్రస్తుతం ఉన్న ధరలకన్న కృష్ణా జిల్లాలో ధరలు తక్కువగా నేఉన్నట్లు అభిప్రాయాన్ని వెల్లడించారు.

దళుక ధరల దుకాణాలు తెరువాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సమాలోచిస్తున్నది కాని వాటి స్థాపనకు ప్రభుత్వం ప్రస్తుతం పూనుకోజాలదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. కాని ఫ్యాక్టరీల యజమానులు అధిక లాభాలకు పోకుండా ధాన్యాన్ని పేద ప్రజల సౌకర్యార్థం మార్కెటులో ఉంచేటట్లు ప్రయత్నిస్తానని అయినా వారిని ఒప్పించడం ఎంత వరకు సాధ్యమో తాను చెప్పజాలననీ కూడా శ్రీ తిమ్మారెడ్డి ప్రస్తావించారు. (ఎ. ఎన్. ఎస్.)

## సుహ్రావర్దీ తిరిగి కరాచీ చేరిక

### తన పర్యటనోద్దేశం విజయవంతమైనదట

కరాచీ, మే 9

పాకిస్థాన్ ప్రధాని హుస్సేన్ సుహ్రావర్దీ తన పదహారు దినాల జపాన్, ఫిలిప్పీన్, తాయిలాండ్, సింగపూర్‌ల పర్యటనను ముగించుకొని గత రాత్రి కరాచీ చేరుకున్నారు. విమానాశ్రయంవద్ద ఆయనకు పలువురు హర్షధ్వానాలతో స్వాగతమిచ్చారు.

పాకిస్థాన్‌కు స్నేహ రాజ్యాలను సంపాదించేందుకు ఉద్దేశించిన తన ప్రధాన పర్యటన విజయవంతమైనట్లు సుహ్రావర్దీ విమానాశ్రయంలో లఘు ప్రసంగం కావిస్తూ తెలిపాడు- తాను వెళ్ళిన దేశాల ప్రజలు, ప్రభుత్వాధినేతలూ కూడా పాకిస్థాన్ పట్ల ఎంతో సహృదయత కనబరిచారని ఆయన అన్నాడు.

విమానాశ్రయంవద్ద సుహ్రావర్దీని ఆహ్వానించిన వారిలో జపాన్ రాయబారి కూడా ఉన్నాడు-

## మరో పది గ్రామాలకు రోడ్ సౌకర్యాలు

### కొండపల్లిలో కేడట్ల శిక్షణాశిబిరం గాస్తున్న కృషి

హైదరాబాద్, మే 9

బొల్లారం మరియు మెదక్ జిల్లాలోని 2) గ్రామాలు 1) గ్రామాలకు కొత్తగా రోడ్డుసౌకర్యం విస్తరించుటకు అవసరమైన పొలములు కొత్తరోడ్డుకు కొండపల్లిలోని ఎ. సి. సి. ఎన్. సి. సి. కేడట్ల శిక్షణ శిబిరము సంతరించిస్తున్నారు. ఈ రోడ్డు తమ్మిగ్రామానికు పనికి వస్తుంది.

సికింద్రాబాద్ రోడ్డునుండి గ్రామాలకు 16 మైళ్ళ దూరంగల కొండపల్లి వద్ద (ఆదేశాన 24 యూనిట్లనుండి వచ్చి 1600 మంది ఎన్. సి. సి. ఎ. సి. సి. కేడట్లుల శిక్షణాశిబిరం మూడు వారాలపాటు నిర్వహింపబడుతున్నది. ఒక చదరపు మైలు వైశాల్యంలో 40 శిబిరాలు వేయబడ్డాయి ఈ ఆకరణలోనే అనుకరి), పోస్టాఫీసు, స్టోర్ స్టేషన్ యితర అవసర పౌకర్యాలు అన్నీ చేకూర్చబడ్డాయి-

ఈ శిబిరంలోనే కేడట్లు నిర్మిస్తున్న రోడ్డు అసలు పి డబ్ల్యూ- డి. మరియాదీ పొందినదే కాని, బహుశాలంగా అందుకు సంబంధించిన పని ఎంత మాత్రం చేపట్టబడలేదు.

ఈ ఉదయం విలేఖరుల బృందం కొండపల్లి శిబిరానికి వెళ్ళి కేడట్ల కృషిని తిలకించారు. కేడట్ల కృషి గ్రామస్థులలో కూడా ఉత్సాహాన్ని కల్పించడంతో వారుకూడా వంతులో పాల్గొంటున్నారు. కొన్ని చోట్ల రోడ్డును నిర్మించడానికి దట్టముయిన పొదలను నరకవలసి వస్తున్నది. ఇందుకు గ్రామస్తులు పూనుకున్నారు.

కలెక్టరేట్ నుండి రోడ్డు రోలర్లు నడ్పుటకు చేయబడకపోడమున కేడట్లు రోడ్డు త్రవ్వకమే కాక సరైన పరికరాలు లేకుండా పనును చేయడం కూడా జరుపవలసి వస్తున్నది-

ఇప్పటికి రెండు మైళ్ళ రోడ్డు నిర్మాణం పూర్తి అయింది.

అధికవర్షాలవల్ల మూడు సంవత్సరాల క్రితం గండిపడిన ఒక చెరువు మరమ్మతునుకూడా కేడట్లు చేపట్టారు. ఈ మరమ్మతు పూర్తయిన తరువాత ప్రస్తుతం జరుపబడుతూంగా పడి ఉన్న 200 ఎకరాల పరిసరభూమి సాగుకు వస్తుంది.

ఆ కేడట్లు కూడా ఉత్సాహంతో కృషిచేస్తూ చుట్టుపట్ల గ్రామాల స్త్రీలకు విద్యాభ్యాసం కావిస్తున్నారు. శిబిరపు మెడికల్ ఆఫీసర్ల సహాయంతో విశాఖపట్నం వైద్య కళాశాల విద్యార్థులు జబ్బుపడిన వారికి వైద్యం చేస్తున్నారు-

దుర్గీపల్లి గ్రామంలో పిల్లల సౌకర్యార్థం రెండుగదులు ఒక వరండాతో పాఠశాల భవనం కూడా యీ కేడట్లు నిర్మించారు. పరిసరాల గ్రామస్థులిచ్చారు.

## జీవకారుణ్య మహాసభ

హైదరాబాదు, మే 9

ఆంధ్ర ప్రదేశ్ జీవకారుణ్య మహాసభ, ఆదోని జీవకారుణ్య సంఘం వారి ఆధ్వర్యాన 1957 మే 24, 25 వ తేదీలలో కర్నూలు జిల్లా ఆదోనిలో జరుగగలదు- పద్మశ్రీ మాన్ శ్రీయుత రుక్మిణీదేవి అరుండేల్ ఎం- పి- యీ మహాసభకు అధ్యక్షత వహిస్తారు- ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ కళా వెంకటరావు ప్రారంభోత్సవం చేస్తారు "అహింస", "భూతదయ" లను ప్రచారం చేయడం, దౌర్జన్య కృత్యాలను నిర్మూలించడం యీ మహాసభ ప్రధాన ఆశయాలు- మహాసభకు హాజరయ్యేవారందరికీ భోజన, వసతి ఏర్పాట్లు చేయబడుతాయి- జీవకారుణ్య సంఘం, గోశాల సమాజం, దివ్యజ్ఞాన సమాజంవారూ, యీ లక్ష్యాల పట్ల అభిమానంగల ఇతర సంస్థలవారూ, వ్యక్తులు యీ మహాసభలో పాల్గొనవలసిందిగా కోరబడుతున్నారు- మహాసభకు హాజరు కాదలచినవారు తమ రాక విషయమై ఆదోని జీవకారుణ్య సంఘం, ఆహ్వాన సంఘం వారికి 1957 మే 20 వ తేదీ వరకు తెలియజేయవలెను-

## సత్యనగర్ గ్రామ సంఘం

హైదరాబాదు, మే 9

సత్యనగర్ గ్రామ సంఘ సమావేశం మే 1 వ తేదీన బర్కత్ పూరలో శ్రీ జగజ్జీవనరాం అధ్యక్షతలో జరిగింది. అధ్యక్షులుగా కాయిబి దానయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. రామస్వామి, కార్యదర్శిగా శ్రీ ఎం. సత్యనారాయణరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ డి. భద్రయ్య, కోశాధిపతిగా శ్రీ పి. ఎల్లయ్య, బిల్ కలక్టర్‌గా శ్రీ రాజయ్య, ప్రచారకుడుగా శ్రీ బి. లక్ష్మణరావు ఎన్నుకోబడినారు.

## విజయనగరం ఉప ఎన్నిక

### సోషలిస్టు అభ్యర్థి

హైదరాబాదు, మే 9

విజయనగరం నియోజకవర్గం జరుగవలసిన ఉన్న ఉపఎన్నికలో సోషలిస్టు అభ్యర్థిగా శ్రీ భీమరామమూర్తిని సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ కమిటీ నిర్ణయించింది.

## పడదెబ్బకు ఇరువురి మృతి

హైదరాబాద్, మే 9

ఉప్పలగూడెంలో చేలలో మరిస్తు పడగా పడదెబ్బతగిలినందున ఇద్దరు రైతులు చనిపోయారు. వారికి దాహము అయినది. కొంచెంలో గా వీరిద్దరూ అయినారు.

కొండపల్లి శిబిరం ఏప్రిల్ 28 న ప్రారంభమైంది. శిబిర సమాప్తి మే 12 న జరుగుతుంది. రెడ్ క్రాస్ కల్నల్ చౌదరి విలేఖరుల బృందానికి శిబిర విశేషాలను ఎరుక పరిచారు.


మంచి తరుణము.

విందులు అండ్ విహారములకు

హైదరాబాద్ బుక్ డిపో ఆబిడ్ రోడ్

హైదరాబాద్ వారు.

అజంతా అండ్ ఎల్లోరా

విజ్ఞాన యాత్రకు రు. 45/-

రిజిస్ట్రేషనుకు 13-5-57 ఆఖరు తేది.

హైదరాబాద్ వాటర్ గేజ్ స్టేషను నుండి

17-5-57 తేదీన ప్రయాణము.

Saba.



అధికశక్తి, బలము, సంతోషము

ఎక్కువ జే. బి. బిస్కట్లును సేవించండి.

సంఘరాం




ఆహ్లాదకరమగు వన భోజనములు ఎక్కువైనా జే. బి. యం. వారి బిస్కట్లతో ఆరంభమైఅంతమగును సంపూర్ణమైనపాలమీగడ, బలమైన గ్లూకోస్‌తో తయారయి తక్కువ ఖరీదులో ఎక్కువపోషణ ఇచ్చును. అన్ని వయస్సుల వారికి తుంటి ఆహారము.

అన్ని హోటళ్ళు రిజర్వు చేయబడినవి.

టాంక్‌బండ్, హైదరాబాద్-దక్కన్. ఫోన్ నెం. [illegible]